# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 | 16 పేజీలు








2వ పేజీలో..

## ప్రతి చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**భూభారతి చట్టంతో రైతులకు ప్రయోజనం**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

గరిడేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ప్రజలు ప్రభుత్వాలు అమలు చేసే చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో పైడిమర్రి రంగనాథ్



## గ్రామీణ విద్యార్థులకు వరం.. ఏఐ పాఠం

**నేరడ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులు**

**ఉత్సాహంగా నేర్చుకుంటున్న విద్యార్థులు**

చిట్యాల రూరల్, ప్రభాతవార్త

ఆధునిక సాంకేతిక విప్లవం.. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్... ఏఐ) కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా అందించాలనేది ప్రభుత్వం ఉద్దేశం. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద చిట్యాల మండలంలో ఎంపిక చేసిన నేరడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) లో దీని ఉపయోగం, ప్రత్యేక తరగతుల నిర్వహణ జరుగుతున్న తీరు, తద్వారా కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నేరడ మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) లో ప్రారంభించిన కృత్రిమ మేధ(ఏఐ) పాఠాలను విద్యార్థులు ఉత్సాహంగా అభ్యసిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఏఐ సాయంతో ఇటీవల పాఠాల బోధనకు శ్రీకారం చుట్టి, శిక్షణ పొందిన

2లో..

## నత్తనడకన ఇందిరమ్మ.. ఇండ్ల నిర్మాణం



- రుణం మంజూరుకు నిర్ణయం
- ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక
- మండలాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మండలానికి ఒక గ్రామం ఎంపిక
- గృహాల నిర్మాణం వేగవంతం చేయాలంటున్న అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ గృహాల నిర్మాణము నత్తనడకన సాగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహం మంజూరు చేస్తామని ప్రభుత్వము ప్రకటించింది. ప్రజా పాలనలో ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి విచారణ కూడా చేశారు. దరఖాస్తు దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా మండలా నికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహాల నిర్మాణము చేపట్టింది. శంకుస్థాపనలు కూడా చేశారు. మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలను కూడా నిర్మించారు. పలుచోట్ల మోడల్ ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తికాగా మరికొన్ని చోట్ల నిర్మాణంలో ఉన్నాయి. అధికారులు మాత్రం ఇందిరమ్మ గృహాలను నిర్మించాలని పరిగెత్తిస్తున్నారు. లబ్ధిదారులు మాత్రం ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు.

లబ్ధిదారులు ముందుగా సొంత ఖర్చులతో పునాది స్థాయి వరకు పనులు పూర్తి చేసుకోవాల్సి ఉంది. ఆ తర్వాతే లక్ష రూపాయలను లబ్ధిదారుడు ఖాతాల్లో జమ చేస్తారు. ప్రస్తుతము ఎంతోమంది లబ్ధిదారులు ఆర్థిక సమస్యల కారణంగా గృహాల నిర్మాణము చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ప్రస్తుతము ఉంటున్న గృహాలను తొలగించి ఇందిరమ్మ గృహాలను నిర్మించుకోవాలి. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఎక్కువమంది లబ్ధిదారులు అంతగా ఆసక్తి చూపటం లేదు.

2లో..

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

### రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి



8వ పేజీలో..



2వ పేజీలో..

## ప్రయోగాలేనా..

**చేతుల్లో పెట్టారు.. చేతల్లో మరిచారు..**

**ప్రొసిడింగ్‌లకే పరిమితమైన ఆత్మీయ భరోసా**

**లబ్దిదారుల దరి చేరని రేషన్ బియ్యం**

భువనగిరి, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రొసిడింగుల పంపిణీకే పరిమితమౌతుంది. రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఘనంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 21 నుంచి 24 వరకు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్దిదారుల ఎంపికకు అధికార యంత్రంగా అడుగులు వేసింది. ఆశయం ఎంతో

# నత్త నడకన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేందుకు నిర్ణయించారు. లబ్ధిదారులు స్వశక్తి సంఘంలో సభ్యులై ఉండి రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే లక్ష రూపాయలు వరకు పునాదుల వరకు అయ్యే ఖర్చు ఇవ్వనున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి 3,37,287 దరఖాస్తులు వచ్చాయి. 4,479 గృహాలు మంజూరయ్యాయి. 623 గృహాలకు ముగ్గు పోశారు. కేవలము 136 గృహాలు మాత్రమే పునాది స్థాయిలో ఉన్నాయి. దీనిబట్టి గృహాల నిర్మాణ ము ఎంత నత్త నడకన సాగుతున్నాయో అర్థమవు తుంది. ప్రభుత్వము ఒక్కొక్క గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కొక్క మండలంలో ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసినప్పటికీ నిర్మాణము అంతంతమాత్రంగానే సాగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సైతం గృహాల నిర్మాణము ముమ్మరంగా జరగడం లేదు. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచా యతీలు ఉండగా 31 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయ తీలు 17 మండలాలు ఉన్నాయి. మండలానికి ఒక గ్రామం చొప్పున 71 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ముఖ్యంగా లబ్ధిదారుల వద్ద పైసలు లేకపోవడమే నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నా యి. రెండు లోక్సభ స్థానాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలను మంజూరు చేశారు. గృహాల మంజూరు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వము ప్రకటించింది. కానీ ఆదిలోనే ముందుకు సాగకపోవడంతో ఈ పథకము విజయ వంతం అవుతుందా అనే సందేహము వ్యక్తం అవుతుం ది. గత ప్రభుత్వం కూడా డబల్ బెడ్ రూమ్ గృహాల పథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితం లభిం చలేదు. ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిరుప యోగంగా ఉన్నాయి. అధ్వాన స్థితికి చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇందిరమ్మ గృహాలను అర్హులందరికీ నిర్మించి తీరుతామని కంకణం కట్టుకుంది. ఏ మేరకు సఫలీకృ తం అవుతుందో వేచి చూడాలి. పేదోడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుకను అందజేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై నిగా పెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేసేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి అక్రమంగా తరలించే ఇసుక వాహనాలను పట్టుకొని తాసిల్దారులకు అప్పగించేందుకు సిద్ధమయ్యారు. సీజ్ చేసిన వాహనాలను కలెక్టర్ అనుమతి లేకుండా తాసిల్దార్లు విడుదల చేయకూడదు. తాసిల్దార్లు జారీ చేసిన వే బిల్లులో సమయము వాహనం నెంబరు ఫోన్ నెంబరు ఎక్కడినుండి ఎక్కడికి ఇసుక తరలిస్తున్నారు వివరాలు నమోదు చేసిన తర్వాతే అనుమతి ఇవ్వాలి. ఒక్కొక్క తాసిల్దార్ ఆర్డీవో కార్యాలయాల్లో అధికారి నియమించి ప్రతివారం ఎన్ని అనుమతులు ఇచ్చారు సి సెక్షన్ కి నివేదిక సమర్పించాలి. ఇందిరమ్మ గృహాలకు నీటిపారుదల శాఖకు మాత్రమే ఇసుక ఉచితంగా ఇవ్వనున్నారు. మొదటిసారిగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే 5000 రూపాయలు జరిమానా విధిస్తారు. లక్ష రూపాయలు బైండోవర్ విధించి వదిలిపెట్టనున్నారు. రెండవసారి పట్టుబడితే వాహనాలను వదిలి పెట్టరు. అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ వాహ నాలపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయో పరిశీలించనున్నారు. లబ్ధిదారులు ఇబ్బందులను గుర్తించి ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయనున్నారు. బయట ఒకఇసుక ట్రాక్టర్ ఇసుక తీసుకెళ్లాలంటే 7000 వేల రూపాయల నుంచి నుంచి పదివేల వరకు చెల్లించాల్సి వస్తుంది. దీంతో లబ్ధిదారులపై భారం పడుతుంది. గృహాల నిర్మాణము ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ఇచ్చే పైకము సరిపోని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఉచితంగా ఇసుక ఇందిరమ్మ గృహాలకు అందించేందుకు అధికారులు నిర్ణయించారు.

# ఏఐ పాఠం... గ్రామీణ విద్యార్థులకు వరం

(మొదటి పేజీ తరువాయి..)

ఉపాధ్యాయులే బోధన చేపడుతున్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల కృత్రిమ మేధ సాయంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కంప్యూటర్ పాఠాలు వినడం, నేర్చుకునే అవకాశం దక్కడంతో విద్యార్థులు ఉత్సాహం కనబరుస్తున్నారు. ఫలితంగా వారిలో భయం తొలిగి సామర్థ్యం పెరిగేందుకు దోహదపడుతుందనే భావన వ్యక్తమవుతోంది. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి చదవడం, రాయడం, గుర్తుంచుకోవడం వంటి అంశాలను బోధిస్తున్నారు. 3, 4, 5 తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తూ తెలుగు, ఆంగ్లం, గణితం తరగతులను ఏఐ సాయంతో నేర్పిస్తున్నారు. 20 నిమిషాల చొప్పున వారికి రెండు సెషన్లు ఏఐ పాఠాలు నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. అభ్యసనా సామర్థ్యంలో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ఏఐ గుర్తించి వారి ఏకాగ్రత, అభ్యసనా సామర్థ్యం పెంచేందుకు కృషి చేస్తోంది.

### అవలీలగా నేర్చుకుంటున్నారు...

ఏఐ వినియోగంతో ప్రాథమిక దశలోనే విద్యార్థులు కంప్యూటర్లను అవలీలగా ఉపయోగిస్తున్నారు. వెనకబడిన విద్యార్థులు సైతం పోటాపోటీగా ముందుకొచ్చి చతుర్విధ ప్రక్రియలు నేర్చుకుంటున్నారు. మార్చి 15 నుంచి తొలిసారిగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా పాఠాలు నేర్చుకునే అవకాశం దక్కింది. మొదట తెలుగు, ఆంగ్లం, గణితం భోదిస్తున్నారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ లో పదాలు, వాక్యాలు, కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారాలను సులభంగా నేర్చుకునేలా సాఫ్ట్వేర్ ను రూపొందించారు. విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా లేదా అనే విషయాన్ని ఏఐ గుర్తిస్తుంది. అర్థం కాకుంటే సరళమైన ప్రశ్నలు సంధిస్తుంది. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి మూడు కేటగిరీలుగా విభజించారు. వెనకబడిన విద్యార్థులను మూడో క్యాటగిరీగా గుర్తించి ఏఐ పాఠాల్లో వారికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి నేర్పిస్తున్నది. దీంతో విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేసి ఏకాగ్రత పెంచడంతోపాటు అభ్యసన సామర్థం మెరుగుపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

### ఒక్కో విద్యార్థికి రోజుకు ఇరవై నిమిషాలు..

ఒక్కో విద్యార్థికి వారం రోజుల పాటు రోజుకు ఇరవై నిమిషాల చొప్పున కంప్యూటర్ లో ఎఐ పాఠాలు నేర్చుకునే అవకాశమిస్తున్నారు. కంప్యూటర్ లో చూస్తు శబ్దాన్ని వినేందుకు హెడ్ ఫోన్స్ సమకూర్చడంతో పాఠ్యాంశాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో విద్యార్థుల్లో సామర్థ్యాలు మెరుగుపడి కేటగిరి మూడు, రెండు నుంచి ఒకటిలోకి చేరుతున్నారు. ఆయా విద్యార్థులు కంప్యూటర్ పాఠాలు నేర్చుకోవడాన్ని ఉపాధ్యాయులు దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.

### విద్యార్థులకు ఏఐతో ప్రయోజనాలు ఇలా...

తెరపై చూస్తుండటం విన్పించేలా ఏర్పాటు చేయడంతో ఎక్కువకాలం గుర్తుంచుకునేందుకు తోడ్పడుతోంది. కంప్యూటర్ విద్యపై భయం తొలగిపోతోంది. వెనకబడిన విద్యార్థులు చదవడం. రాయడం, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలను సులభంగా నేర్చు కోగలుగుతున్నారు. తెలివితేటలు పెరిగేందుకు దోహదపడుతోంది. ఏకాగ్రత పెరుగుదలకు ఉపకరిస్తోంది.

### అభ్యసన సామర్థం మెరుగుపర్చేందుకు దోహదం

**వల్లెం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, నేరడ ఎంపీపీఎస్**



ఏఐ విధానంలో ప్రస్తుతం తెలు గు, ఆం గ్లం, గణితం బోధన కొనసాగుతోంది. విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేసి ఏకాగ్రత పెంచడంతోపాటు అభ్యసన సామర్థం మెరుగుపర్చేందుకు ఈ విధానం దోహదపడుతుంది. విద్యార్థులు కూడా ఉత్సాహంగా ఏఐ తరగతులకు హాజరవుతున్నారు. ప్రభుత్వం కంప్యూటర్స్ ను అందజేసి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి. పాఠశాలకు ప్రత్యేక శిక్షకుడిని కేటాయించి ఏఐ పాఠాలు నేర్పిస్తే బాగుంటుంది.

### విద్యార్థులు పోటాపోటీగా ముందుకొస్తున్నారు..

**పి. హేమలత, ఉపాధ్యాయినీ, నేరడ ఎంపీపీఎస్**



గతంలో చద వమంటే, రా యమంటే వి ద్యార్థులు భ యపడి వెన కడుగు వేసే వారు. ఏఐ విధానంలో కంప్యూటర్ లో చదివేందుకు, రాసేందుకు నేనంటే నేను అంటూ పోటాపోటీగా ముందుకొస్తున్నారు. ప్రణాళికా ప్రకారం బోధన చేపట్టడంతో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడుతున్నాయి.

### పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయి :

**గుండె హర్షవర్ధన్, నాలుగో తరగతి, నేరడ ఎంపీపీఎస్**



కంప్యూటర్ లో తెలుగు, గణితం పాఠాలను బోధిస్తున్నారు. లెక్క లు సుల భంగా అర్థ మవుతు న్నాయి. కూడికలు, తీసివేతలు కూడా చేస్తున్నాను. ఎన్ని సరిగ్గా చేశానో, ఎన్ని తప్పులు చేశానో ఏఐ తెలియజేస్తోంది. కంప్యూటర్ లో పాఠాలు బోధిస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉంది.

# ప్రయోగాలేనా..

(మొదటి పేజీ తరువాయి..)

మంచిదైనప్పటికీ ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసి పభుత్వం అమలు చేసే నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టడంతో పాటు అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలను అందించే కార్యక్రమానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అటువైపు అధాకార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జనవరి 25 సాయంత్రం వరకు ఆత్మీయ భరోసాలపై స్పష్టత లేకపోవడంతో కొంత క్షేత్ర స్థాయిలో గందరగోళం చోటు చేసుకుంది. అర్ధరాత్రి వేళల్లో గ్రామాల్లో జాగారాలు చేసి పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసిన గ్రామాల్లో నాలుగు పథకాల కింద లబ్దిదారులను ఎట్టకేళకు గుర్తించారు. జనవరి 26న ఎంపికైన లబ్దిదారులకు ఆత్మీయ భరోసా పథకం కింద ప్రొసిడింగ్లను అందజేశారు. ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల్లో రేషన్ కార్డుల మంజూరు ప్రొసిడింగ్లను చేతుల్లో పెట్టడం తప్పా చేతల్లో అధికారులు మర్చిపోవడంతో నేటికీ రేషన్ బియ్యం పొందలేకపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సంస్థాన్‌నారాయణపురం మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద కోతులాపురంకు ఎంపిక చేశారు. అక్కడ 87 మంది కుటంబాలకు రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించి ప్రొసిడింగ్‌ను అందించగా కేవలం అందులో ముగ్గరికి రేషన్ బియ్యం అందుతున్నట్లు తెలిసింది. పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో 126 మందికి రేషన్ కార్డులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్లు ఇచ్చినా ఏ ఒక్కరికి రేషన్ బియ్యం అందిన దాఖలాలు లేవు. అదే విధంగా బొమ్మలరామారం మండలం బోయిన పల్లి గ్రామంలో 42 మందికి, ఆలేరు మండలం మంతపురిలో 47 మందికి, తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలో 10 మంది, అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో 103 లబ్దిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తూ అధికారులు అంగు ఆర్బాటాల నడుమ ప్రొసిడింగ్లను చేతుల్లో పెట్టి చేలుతు దులుపుకున్నారే తప్పా నేటికీ రేషన్ బియ్యం అందకపోవడంతో బాదిత లబ్దిదారులు రేషన్ షాపుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. మోటకొండూరు మండలం కదిరేనిగూడెం గ్రామంలో 38 మందికి రేషన్ కార్డులు మంజూరు అవుతే కేవలం 13 మందికి, చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో 61 మందికి రేషన్ కార్డులు మంజూరు అయితే కేవలం 10 మంది మందికి, బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో 34 మందికి రేషన్ కార్డులు ఇచ్చిన ఏ ఒక్కరికి ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్నా ఏ ఒక్క లబ్దిదారుడికి రేషన్ బియ్యం అందిన దాఖలాలు లేకుండా పోవడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా పథకంలో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా జిల్లాలో ఇందిరమ్మ భరోసా కింద 9697 మంది లబ్దిదారులను గుర్తించి మంజూరు ప్రొసిడింగ్స్ అందించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇంటింటి సర్వేలో 16474 కుటుంబాలకు రేషన్ కార్డులు లేనట్లు గుర్తించారు. కాగా జనవరి 21, 2025 నుంచి 24 వరకు నిర్వహించిన గ్రామ సభల్లో ఉమ్మడి జిల్లాలో 2,69,295 దరఖాస్తులు స్వీకరించగా అందులో రేషన్ కార్డుల కోసం 1,05,691, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,08012, ఆత్మీయ భరోసా కింద 49,222, రైతు భరోసా కింద 6370 మంది నుంచి దరఖాస్తులు అందినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం 28,049 మంది దరఖాస్తులు చేసుకోగా, ఆత్మీయ భరోసా కింద 11551 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద యాదాద్రి జిల్లాలో కొంత మందికి సాంకేతిక కారణాలతో ఖజానాల్లో కాసులు జమ కావడం లేదని తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాల కింద ఎంపిక చేసిన లబ్దిదారులందరికీ రేషన్ బియ్యంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్దిదారుల ఖాతాల్లో కాసులు జమ చేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు ప్రొసిడింగ్లు పొందిన రేషన్ కార్డుల లబ్దిదారులందరికీ మే మాసంలోనైనా రేషన్ సరుకులు అందేలా ఏ మేరకు కార్యాచరణ రూపొందిచనున్నారో వేచి చూడాల్సిందే.

# ప్రతి చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టం 2025 పై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా ఎస్పీ నర్సింహాతో కలిసి ఆయన పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు భారతి చట్టం అమల్లోకి తీసుకువచ్చింది అని తెలిపారు. ఈ చట్టంపై ఇప్పటికే రాష్ట్రస్థాయి జిల్లాస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం పూర్తయినట్లు తెలిపారు. ప్రస్తుతం మండల స్థాయిలో ప్రజలకి భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని 23 మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని (జిపిఓ) నియమిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద భూపాలకు చట్టాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 2020 అక్టోబర్లో దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా లను పరిశీలించి భూభారతి చట్టం ద్వారా 13 (బి) లకు పట్టాదారుపాస్ పుస్తకం లో అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి అవకాశం ధరణిలో లేదని ప్రస్తుత భూభారతిలో ఈ అవకాశం ఉందని ఆయన వివరించారు. వారసత్వం భవతి అమలు చేసే అవకాశం ధరణిలో లేదని ప్రస్తుత భూభారతిలో ఈ అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో ప్రతి రైతుకి వన్ బి అందచేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే భూమి ఉన్న రైతులకు భూధార్ అనే పేరుతో యూనిక్ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఈ పోర్టల్ నుంచి మ్యాప్ ని పొందవచ్చని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో భూభారతి చట్టం పూర్తిగా అమల్లోకి రాగానే భూమికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని. శిక్షణ వారీగా భూ భారతి చట్టంపై బిగ్ స్క్రీన్ పై ప్రదర్శించి కలెక్టర్ ప్రజలందరికీ వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా ప్రజలకి గ్రామస్థాయిలో భూ సమస్యలపై పరిష్కరించేందుకు సమగ్రమైన చట్టాన్ని రూపొందించడం చాలా అద్భుతమని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ భూభారతి చట్టంలో సాదా బైనామా అమలు, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వేనెంబర్ మార్పు లాంటివి అమలు చేసి అవకాశం ఉందన్నారు. రెవిన్యూ ప్రక్షాళనలో భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారి ద్వారా గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది అని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, హుజూర్నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు, మఠంపల్లి, చింతలపాలెం మండలాలు చెందిన తాసిల్దారులు కవిత, నాగార్జున రెడ్డి, సైదులు, కమలాకర్, మంగ, జ్యోతి, సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, గంటా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం అందించిన దాసరి నిలన్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 17*



నాగార్జునసాగర్, హిల్ కాలని, ఐదో వార్డ్ లోని నివాసుడైన గణేష్ ఇటీవల కాలంలో బైక్ ప్రమాదానికి గురికావడం జరిగింది. ఈ ఘటనలో అతను తీవ్ర గాయాలు పాలయ్యాడు. పక్కటి ముక్కలు విరగగా లంగ్స్ లో రక్తం గడ్డ కట్టడంతో మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినారు. గణేష్ జెసిబి డ్రైవర్ కావడంతో అతని స్థితి తెలుసుకొని వైద్యం కొరకు ఆర్థిక సహాయం చేయడానికి ఏబిఎన్ ఫౌండేషన్ కరోనా టైం లో ఆర్థిక సహాయం అందించిన సమస్త ఆధ్వర్యంలో దాసరి నినన్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల జనార్ధన్, వల్లపు నాగర్జున, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 17 :*



గురుకుల పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని మహాత్మా జ్యోతిభా పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఏటీపీ గాయత్రి ఆధ్వర్యంలో!!!5 నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం!!!స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు.విద్యార్థుల వసతుల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి బాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షి ంచారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా నిడమనూరు కోర్టు బంద్

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 17*



సూర్యాపేట కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదిపై దాడికి నిరసనగా గురువారం నిడమనూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి పుల్లారెడ్డి, పొదిల శ్రీనివాస్, బిఎస్ఎన్ రాజు, మాయ కోటి వినోద్, వలసాని నాగరాజు, డి. వెంకన్న నాయక్, ఆర్, మెగా రెడ్డి వి. మట్టయ్య, తీ. జయమ్మ, బైరం రవికుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:** భూ భారతి చట్టంపై ఈ నెల 19వ తేదీ శనివారం కొత్తపల్లి రైతు వేదికలో మండల స్థాయి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు అనుముల మండల తహసిల్దార్ రఘు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి, సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు, అవగాహన సదస్సుకు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఘనంగా సన్మానం

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్17*



నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కు మొట్టమొదటిసారిగా శంకర్ నాయక్ వచ్చిన సందర్భంగా గురువారం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసినందుకే ఈ ఎమ్మెల్సీ దక్కిందని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వాళ్లకే పదవులు వస్తాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జానారెడ్డికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, సీనియర్ నాయకులు నందికొండ మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీ ్మ నరేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సతీష్, పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ మైసయ్య, దుబ్బాక రామ్ రెడ్డి, పున్నం సత్యనారాయణ, పోలే రవి, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

*పెద్దవూర ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎంఈఓ తరిరాము అన్నారు. గురువారం పెద్దవూర మండలం, గ్రామం లోగల వండర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షిక దినోత్సవం సందర్భంగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పెద్దవూర మండల విద్యాధికారి తరి రాములు విచ్చేసి విద్యార్థులకు విద్య యొక్క గొప్పతనం గూర్చి వివరించారు. అలాగే గురుకుల పోటీపరీక్షల్లో మరియు కరీంనగర్ సైనిక్ స్కూల్ పోటీపరీక్షల్లో సీటు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహుకరించారు మరియు విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్స్ అందించారు. అలాగే స్కూల్ కరస్పాండెంట్ ఎస్.కె మౌలాలి సార్ గారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల విద్యాధికారి గారికి మరియు తల్లిదండ్రులకు అలాగే సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పోటీ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరిరాములు సార్, ఎస్.కె మౌలాలి, ప్రిన్సిపల్ వి. అశోక్ మరియు ఉపాధ్యాయులు తేజ, సుభాషిని, రమ, పావని, బాలాజీ, ప్రశాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

*చందంపేట ప్రభాత వార్త ఏప్రిల్ 18*




చందంపేట మండలం గర్భిణీలు బాలింతలు సమతుల ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కంబాలపల్లి సెక్టార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వి సుశీల అన్నారు మంగళవారం చందంపేట మండలం చిత్రియాల అంగన్వాడి సెంటర్లు నిర్వహించిన పోషణపక్ష వారోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలు గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం బాలల హక్కుల బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను ఆమె వారికి వివరించారు ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు పప్పు పాలు బెల్లం గుడ్లు ఆకుకూరలు వంటివి తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు పెరుగుదల తో పాటు బరువు ఎత్తు కొలతలు అంగన్వాడి కేంద్రంలో రికార్డులు నమోదు చేయాలి అనంతరం ప్రతిజ్ఞ చేయిస్తూ చిన్నారులకు అన్న ప్రాసన్న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధిక కే గోవిందమ్మ కె అలివేలు బి మంజుల ఆర్ శ్రీదేవి గ్రామ సంస్థ వాలంటర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*మునగాల ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మునగాల మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం వచ్చిన గాలి దుమ్ములకు మునగాలకు చెందిన తూముల వీరస్వామి పొలంలో ఉన్న ట్రాన్స్పార్మర్ నుండి వచ్చిన ఎల్ టి వైర్లు తెగి కింద పడిపోయాయి. మరుసటి రోజు దానిని చూసి ట్రాన్స్ఫార్మర్ను ఆపు చేయించినారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హార్వెస్టర్ తో పొలం కోపిస్తుండగా హార్వెస్టర్ డ్రైవర్ అయినా లంకెల రాకేష్ గుర్తు తెలియని మృతదేహం పొలంలో ఉందని అతని వయస్సు 35 సంవత్సరాలు ఉంటుందని కుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని పొలం యజమాని తూముల వీరస్వామి కి తెలియజేశారు. వెంటనే పొలంలో కరెంటు వైర్లు నాలుగు రోజుల క్రితం కరెంటు ఎల్టీ లైన్ తెగిపడి ఉన్నాయని అట్టి కరెంట్ తీగల షాక్కు గురై చనిపోయి ఉండవచ్చని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మృతుడు జీన్స్ ప్యాంటు టీ షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుని డెడ్ బాడీ ని శవ పరీక్ష నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించామన్నారు. ఏమైనా సమాచారం తెలిసినట్లు ఎస్సై ఫోన్ నెంబర్ 8712686048 సీఐ ఫోన్ నెంబర్8712686011మునగాల రైటర్ ఫోన్ నెంబర్9963548638 కు సమాచారం అందించాలన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష

*నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*

నడిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తిని కోదాడ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దగ్గర ప్రొడ్యూస్ చేయగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సి.హెచ్. సత్యనారాయణ ఆ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష గురువారం విధించటం జరిగిందని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.తాగి బండి నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది కావున రోడ్డు భద్రత నియమాలను పాటించండి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.

## విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి

*సంస్థాన్నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

సంస్థాన్నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన సంఘటన గురువారం చోటు చేసుకుంది. చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరు పవన్ (18) ప్లంబర్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. ఓ ఇంట్లో ప్లంబింగ్ పనులు చేస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

## బాలిక ఆత్మహత్య

*బీబీనగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

మతిస్థిమితం లేని బాలిక పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రుద్రవెల్లి గ్రామానికి చెందిన గండు దీపిక బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోగా స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో వెంటనే భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి నర్సింహ్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపిలో చేరిన సినాల జానాబాయ్

*గట్టుప్పల్,17ఏప్రిల్,ప్రభాతవార్త:*

గట్టుప్పల మండల భారతీయ జనతాపార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప అధ్యక్షతన గురువారం జరిగింది.వెల్మకన్నె గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు సీనాల జానాబాయి(ట్రూస్సీ) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా,పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజానికై ప్రజా భరోసా

*నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*
ప్రజలకు చట్టాల గురించి వివరించడం శాంతి యుత సమాజం కోసం గ్రామం కోసం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నము. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి పోలీసులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుంది, సమయం వృధా అవుతుంది అన్నారు. చదువు విలువను గుర్తించాలి, ప్రతి ఒక్కరూ లక్ష ్యంతో పెట్టుకుని చదువుకోవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయి అనేది చట్టం రూపొందించారు, చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షేణిక అందంకోసం తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. తగాదాల గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు, పోలీసు అధికారులను ఆశ్రయించి చటాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. సాంకేతిక పెరిగినది మూఢనమ్మకాలకు పోయి సొంత



బిడ్డను బలి ఇచ్చిన విషయమై మోతే మండలానికి చెందిన మహిళకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది అన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారు, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది ప్రాసేసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దు, మీరు డ్రగ్స్ కేసులో, ఇతర డిజిటల్ కేసులో చిక్కుకున్నారు అని సిబిఐ, సిఐడి, పోలీస్ అధికారులం మాట్లాడుతున్నాను మిమ్ములను అరెస్టు చేస్తాము అని బయపెడతారు, కేసు నుండి తప్పిస్తం డబ్బులు కట్టాలి అంటారు భయపడి డబ్బులు కట్టవద్దు డిజిటల్ అరెస్టు అనేది అబద్ధంఅన్నారు. ఎన్నికల సమయంలో తారతమ్యాలను, గొడవలకు పోయి ఇబ్బందులు పాడతారు అన్నారు, అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలిపినారు, సమాజంలో అవగాహన లోపం వల్ల నేరాలకు పాల్పడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు అన్నారు. సిరి పురం గ్రామం పోలీస్ రికార్డ్ లో సమస్యాత్మక గ్రామంగా పేరుగాంచినది ఈ పేరు మారాలి గ్రామంలో పరిస్థితులు మారాలి, యువత ఆదర్శంగా ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిరక్ష ్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు కోగొట్టుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది అన్నారు. జాగ్రత్తగా ఉండాలి చట్టానికి లోబడి ఉండాలి, సమస్యలు వస్తె సామరస్యంగా పరిష్కరించుకోవాలి, పోలీసులను, అధికారులను ఆశ్రయించాలి, చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి, బైండోవర్ చేస్తాము, షీట్ నమోదు చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల సి ఐ రామకృష్ణ రెడ్డి నడిగూడెం ఎస్ ఐ అజయ్ కుమార్ , సిబ్బంది. చలపతి బిక్షపతి సతీష్ వెంకటేశ్వర్లు గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లు సభను విజయవంతం చేయాలి

*కోదాడ, ఏప్రిల్ 17 ,ప్రభాతవార్త:*
పోయింది అధికారం మాత్రమే..తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశం లో మాట్లాడారు ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు కోదాడ నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు



పిలిపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెస్ వాళ్ళ గుండెల్లో రైళ్లు పరుగేత్తాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం..భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, బ్రహ్మం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అప్పారావు, వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల ఏప్రిల్ 17 ప్రభాతవార్త*
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. గురువారం మునగాల మండల పరిధిలోని మొద్దుల చెరువు స్టేజి వద్ద మహిళా సమాఖ్య (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సి న బాధ్యత నిర్వాహకుల పైనే రైతుల మ్యాచెస్



ఆధారంగా ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ ధరల మేరకు రైతులకు అందించే విధంగా చూడాలని కోరారు. సెంటర్ కి వచ్చిన ప్రతి రైతు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగ.రాజు, ఏఈఓ లు రమ్య తేజ, భవాని నాగు, మాజీ వైస్ ఎంపీపీ కె బుచ్చి పాపయ్య, సామాజిక కార్యకర్త గంధం .సైదులు, వేనేపల్లి వీరబాబు, సుంకరి పిచ్చయ్య, కొమ్ము ఈదరావ్, వెంకట్ రెడ్డి, ఐకెపి నిర్వాహకులు కిన్నెర సామ్రాజ్యం, నాగరాణి జయశ్రీ అశ్విని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో బడి బాట

*నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*
నడిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు నడిగూడెం లో గురువారం ముందస్తు బడిబాట నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి మాట్లాడుతూ.. 6వ తరగతిలో విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరాలని, పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూని ఫామ్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, అన్ని వసతులతో ప్రభుత్వ బరులు సిద్ధంగా ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సగం మంది రైతులకే పంట రుణాలు

*రాజాపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*
సగం మంది రైతులు మాత్రమే పంట రుణాలు పొందారు. వ్యవసాయ శాఖ అధికారిని పద్మజ అందించిన లెక్కల ప్రకారం రాజపేట మండలంలో 8785 మంది రైతులు ఉండగా అందులో 4773 మంది పంట రుణాలను పొందారు. మొత్తం 39 కోట్ల 22 వేల,540 రూపాయలను పంట రుణాలుగా అందుకున్నారు. మిగిలిన వారిలో 1872 మంది అనర్హులు గోల్డ్ లోన్ తీసుకోగా, 396 మంది వివిధ కారణాలవల్ల పంట రుణాలకు అనర్హులుగా గుర్తించబడ్డారు. మరో 1744 మంది రైతులు పంట రుణాల ఎంపికకు అర్హులుగా గుర్తించబడ్డారు. వంట రుణాల మంజూరి, బ్యాంకర్లు పంట రుణాలను అందించే విషయంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రుణమాఫీ విషయంలో రైతులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ పంట రుణాల ఎంపిక పంపిణీ రుణమాఫీ లాంటి విషయాలలో రైతులకు అనేక సందేహాలు ఉన్నప్పటికీ ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని ఆరోపిస్తున్నారు.




## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



*.కోదాడ ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*
సూర్యాపేటలో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి ృ, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంచాలి

*నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*




మండల కేంద్రమైన నడిగూడెం మండల విద్యా వనరుల కేంద్రము ను జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రావణ్ కుమార్ సందర్శించారు .మండలంలోని డ్రాప్ బాక్స్ మరియు ఫిజికల్ వెరిఫికేషన్ ఫామ్, ముందస్తు బడిబాట కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి అని తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. మండలంలో వచ్చే విద్యా సంవత్సరం ఎన్రోల్మెంట్ పెరిగే విధంగా ఎంఆర్సి స్టాఫ్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వారి వెంట సి ఆర్ పి లు నందిగామ రామారావు గురుస్వామి గోవర్ధన్ ఎంఐఎస్ నాగరాజు డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బడిబాట



*నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*
ఉపాధ్యాయులు రామాపురం, చాకిరాల గ్రామాలలో ముందస్తు బడిబాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరి ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సకల సౌకర్యాలను అనగా ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, వారానికి మూడుసార్లు గుడ్డు, రెండు జతల యూనిఫామ్ లు రాగి జావా వారానికి మూడు రోజులు పొందుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో అనేక రంగాలలో అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో రామదాసు, రాంబాబు, సుధాకర్, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు, రమేష్, జానీబేగం, సిఆర్పి గురుస్వామి ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త



# టిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

:బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కనీ విని ఎరగని రీతిలో విజయవంతం కావాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వేములకొండ నుండి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా గురువారం భువనగిరి పట్టణ కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద బిఆర్ఎస్ జిల్లా నాయకులు వారికి స్వాగతం పలికారు. అనంతరం వారితో పాటు రాయగిరి వరకు పాదయాత్రలో పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ జడ్పీటిసి సందేల సుధాకర్,మాజీ మోత్కూరు మార్కెట్ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర, అడ్వకట్ సామ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లమల్ల కృష్ణ, కడారి స్వామి



యాదవ్,బూరుగు నవీన్ గౌడ్, శిగ వెంకట గౌడ్,నాగారం ప్రశాంత్,బలెంల అవినాష్, కృష్ణ,ప్రవీణ్, నాయకులు దండాబోయిన బాలరాజు,పల్లపాటి రవికుమార్,గాజుల నవీన్ గౌడ్,శేషు,దోసపాటి హరీష్,మోతే మనోహర్,కట్కూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరితసేన మహిళా అధ్యక్షులుగా ఇంద్రజ్యోతి

*మోత్కూ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మోత్కూర్ హరితసేన మహిళాకమిటీ అధ్యక్షురాలుగా కట్ట ఇంకా జ్యోతి నియమిస్తున్నట్లు హరితసేనమహిళా విభాగం అధ్యక్షురాలు మాధురి వెంకట్ గురువారం ప్రకటించారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, గ్రీన్ చాలెంజ్ లో భాగంగా మోత్కూర్ లో మొక్కలు నాటి ఆమె ప్రారంభించారు అనంతరం ఆమె మోత్కూర్ హరితసేన మహిళా విభాగం అధ్యక్షులుగా కట్ట ఇంద్రజ్యోతి నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు డబ్బేటిశైలజ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి:

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోనిసింగారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంఈఓ మహదేవ్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలను చేర్పించాలని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అంబాజీ శేఖర్, ఉపాధ్యాయులు లావణ్య, జ్యోతి, ప్రభాకర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

*రామన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ముందస్తుగా మండలంలోని మునిపంపుల కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారి వారి గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా స్థానిక స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి .రేణుక, ధనమ్మ, రవి, అంగన్వాడి టీచర్ సరళ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

*బీబీనగర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త*





:ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 24 సంవత్సరాల క్రితం స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భముగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అబద్దాల పునాదులమీద రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం వరంగల్ లో జరిగే బహిరంగ సభను అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వానికి హైకోర్టు వేసిన మొట్టికాయలతో దిగివచ్చి సభకు అనుమతి ఇవ్వడం తొలి విజయంగా భావిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ను 3 వ సారి ముఖ్యమంత్రిగా చేయడం కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని, దీనికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం గా నిలుస్తాయని, గ్రామాల్లో ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉంటూ ఎలాంటి విభేదాలు లేకుండా ఒకరి నాయకత్వంలోనే పనిచేసి, పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి చలో వరంగల్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, గాదే కవిత నరేందర్ రెడ్డి, చంగల్ కిషన్ రావు, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు పిట్టల అశోక్, గోరు కంటి బాలచందర్, మంచాల రవికుమార్, కొంతం లింగయ్య గౌడ్, కొలను దేవేందర్ రెడ్డి, తల బోయిన గణేష్ యాదవ్, సతీష్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయించాలి

*బీబీనగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



:అన్ని రకాల పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి. జానయ్య అన్నారు.మండల కేంద్రంలో గురువారం పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మే 14 వరకు పశువులకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉష, సిబ్బంది పి. బుచ్చయ్య, సిద్ధులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని గ్రామపంచాయతీ కార్యదర్శులు

### గ్రామాల్లో అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సెక్రటరీలు లొకేషన్

### యాప్ ను నిర్వీర్యం చేస్తున్న వైనం

*రామన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

“కంచె చేను మేసే చందంగా “గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన వారు నిరక్ష ్యంగా వ్యవహరిస్తే ఆ గ్రామాలు పారిశుధ్య నిర్వహణ కొరవడి అస్తవ్యస్తంగా మారాయి. గత సంవత్సరం నుండి సర్పంచుల పాలన ముగియడంతో కార్యదర్శులు పాలనా బాధ్యతలను కొనసాగిస్తున్నారు. కాగ సమయపాలన పాటించక కొంతమంది కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు .దీంతో ఆయా గ్రామాలలో పాలన కుంటూపడుతుందని అని ఆ గ్రామాల పరిశుద్ధ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇలాగే మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా 18 మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆరు గ్రామాల్లో ఇన్చార్జిలుగా కార్యదర్శులు కొనసాగుతున్నారు. కాగా గ్రామ కార్యదర్శులు వారి వారి కార్యాలయాలకు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది .ఉదయం పారిశుధ్య పనులను చేపడుతుండగా ఫోటోలను తీసి జిల్లా అధికారులకు పంపించి వారి రోజు వారి కార్య క్రమాలను నిర్వహించుకోవాల్సి ఉంటుంది. వీటన్నిటిని గమనించడానికి గత కొన్ని సంవత్సరాలు నుండి ప్రభుత్వం లొకేషన్ యాప్ ను ప్రవేశపెట్టి వారి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించేవారు. కానీ కొంతమంది కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన లొకేషన్ యాప్ బదులుగా ఫేక్ యాప్ ను సృష్టించి సమయానికి విధులకు హాజరవుతున్నట్లు ఉన్నతాధికారులను తప్పుతోవ పట్టిస్తున్నారని మండలంలోని కొన్ని గ్రామాలలో తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కార్యదర్శులు పనుల్లో సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు .ఈ విషయంపై ఎంపీడీవో యాకోబు నాయక్ వివరణ కోరగా ఇలాంటి వాటిపై ఫిర్యాదులు వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కొన్ని గ్రామాల్లో ఇన్చార్జిలుగా కార్యదర్శులు కొనసాగుతున్నారని త్వరలో వారిని పూర్తిస్థాయిలో కార్యదర్శులను ఏర్పాటు చేస్తామని తెలిపారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

**చండూరు రూరల్,17ఏప్రిల్,(ప్రభాతవార్త):**

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను రైతులు వినియోగించు కోవాలని చండూరు తహసీల్దార్ గుగులోతు దశరథ అన్నారు. మండలంలోని పుల్లెంల గ్రామంలో గల ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట రామ్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రంను తహసీల్దార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టిఆర్ ఫౌండేషన్ చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని అన్నారు. వేసవిలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులకోసం ఈ వేసవిలో దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వినియోగించు కోవాలన్నారు. చలివేంద్రం అంటే రెండు మట్టి కుండలు, వాటిపై గ్లాసులు పెట్టి నిర్వహించేవారని, తొలిసారిగా రైతులకోసం టిఆర్ ఫౌండేషన్‌వారు వినూత్న పద్ధతిలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. మట్టికుండల స్థానంలో చల్లని వాటర్‌టిన్స్ ఏర్పాటు చేయడం అనందనీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళిమనోహర్‌రెడ్డి, ఏపిఎం



పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నాతల ప్రభువర్ధన్‌రెడ్డి, ఏఈవో పవన్, ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఇరిగి శివ, గ్రామ రైతులు మండడి శంకర్‌రెడ్డి, కందికట్టిత అంతయ్య, శివర్ల యాదయ్య, జనార్ధన్‌రెడ్డి, సాగర్ల లచ్చయ్య, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసేందుకే భూ భారతి చట్టం

### ...ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి,17ఏప్రిల్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. భూ భారతి చట్టం( భూమి హక్కుల చట్టం2025)పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలునాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద రైతులకోసం భూ భారతి చట్టం వచ్చిందన్నారు. రైతులకు సంబంధించిన ఏ సమస్య ఐనా భూభారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, భూ వివాదాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో 80శాతం సమస్యలు తహసీల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని, 20 శాతం ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా కోర్టు కేసుల సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందని, జూన్ 2నుండి భూ భారతి పోర్టల్ పూర్తిగా వినియోగంలోకి వస్తుందన్నారు. ఈ చట్టంపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, రైతు లందరూ ఈ చట్టం గురించి తెలుసుకొని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ధరణివల్ల అనేక సమస్యలు ఉండేవని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నేడు పేదలకు మేలు చేసేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. పేదల సంక్షేమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం





పంపిణీ చేస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ తమ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పథకాల న్నింటినీ ప్రజలు సద్వినియోగం చేసు కోవా లన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ చట్టం ద్వారా వికేంద్రీకరణ కల్పించడం జరిగిందని, ధరణీలో 35 మాడ్యూల్స్ ఉండగా, భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్ మాత్రమే ఉన్నాయని, ఈ చట్టంలో సమీకృత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. నాలుగు నెలలుగా అందరి అభిప్రాయాన్ని సేకరించిన తర్వాత ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, భూములకు సంబంధించిన అన్ని అంశాలు పొందుపరచడం జరిగిందన్నారు. మ్యూటేషన్‌కు సంబంధించి 30రోజుల్లో కాకుంటే ఆటోమెటిక్‌గా 31వ రోజు అవుతుందని, అలాగే ఈ చట్టంలో రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే కోర్టు పెండింగ్‌లో ఉన్న కేసులు సైతం పరిష్కారానికి భూభారతిలో అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సహాయం కోరినవారికి ఉచితంగా న్యాయవాదిని అంది స్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూభారతిపై అవగాహన కోసం ఈ నెలాఖరువరకు అన్ని మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వ హించడం జరుగు తుందని, రైతులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. భూభారతిలో సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్‌కు వెళ్లే అవకాశం కూడా ఉందని తెలిపారు. అంతకు ముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఏఎస్పీ మౌనిక, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో డిపిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఏడి శ్రీలక్ష్మి, తహసీల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్, ఎంపిడివో బాలరాజురెడ్డి, ఎంఆర్ఐ శ్రీనివాస్, ఏవో జానకిరాములు, పార్ల మెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వేమన్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, నాయిని సుభాష్‌రెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి సైదులు, ఖైసర్ ఖాన్, లాలునాయక్, గంధం సురేష్, ఎస్ఎ ముత్యాల రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డూ అదుపు లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేత

...పూర్తి బాధ్యతల ట్రాన్స్కో ఏఈ లేనందువల్లే....

...మునుపెన్నడూ లేనివిధంగా మూడునుండి ఐదు గంటల మేర విద్యుత్ నిలిపివేత

...రైతులు, వినియోగదారులు ప్రశ్నిస్తే కస్సు బుస్సు మంటున్న కిందిస్థాయి సిబ్బంది

..ఒకే ఫీడర్‌లో మూడునుంచి నాలుగు గ్రామాల కనెక్షన్లు ఇబ్బందులకు కారణం

**మర్రిగూడ,17ఏప్రిల్,ప్రభాతవార్త:** మర్రిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మునుపెన్నడూ లేనివిధంగా అడ్డూ అదుపు లేకుండా విద్యుత్ సరఫరాలో నిలిపి వేతపై రైతులు, వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పనులను నిర్వహిస్తున్నామని వంకతో మూడునుండి ఐదు గంటల పాటు విద్యుత్ సబ్ స్టేషన్‌లో కరెంటు ఎల్‌సిని తీసుకొని ఇష్టారాజ్యంగా సిబ్బంది వ్యవహరించడంపై ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు. గత కొన్ని నెలల క్రితం ఇక్కడ పని చేసిన ఏఈ ట్రాన్స్‌ఫర్ కావడంతో తాత్కాలికంగా సబ్ ఇంజనీర్‌ను నియమించడంతో అష్టకష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒకే ఫీడర్ కింద యురుగండ్లపల్లి, వట్టిపల్లి,



రాజపేటతండా గ్రామ పంచాయతీల రెవెన్యూ భూభాగంలో ఉండటంతో పూర్తిస్థాయి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. గతంలో జిల్లా సంబంధిత విద్యుత్ అధికారికి ,నాంపల్లి సర్కిల్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య కొనసాగడంపై పలు అనుమానాలకు దారి తీస్తుంది. అసలే వేసవికాలం పశువులకు అడవిలో త్రాగునీటి కొరత, వినియోగదారుల కరెంటు ,రైతులు పడే ఇక్కట్లను తక్షణం పరిష్కరించాలని జిల్లా సంబంధిత అధికారులను ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుకుంటున్నారు.

## మునుగోడు వార్త

## పంచాక్షరి ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ,ఉచిత పంపిణీ

**మునుగోడు ఏప్రిల్ 17 ప్రభాత వార్త**



మండలంలోని కొరటికల్ గ్రామంలో పంచాక్షరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజుల పాటు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వగా ఈ శిక్షణ పూర్తైన సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు మహిళలకు కుట్టుమిషన్లు బహుమతి చేశారు. ఈ సందర్భంగా సంఘసేవలో విశేష పాత్ర పోషిస్తున్నందుకు గ్రామ మహిళలు సైదులును శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు పంచాక్షరి ఫౌండేషన్ చైర్మన్ కారింగు పల్లవి మహిళలు పూల బొకేతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మందుల సైదులు మాట్లాడుతూ, "ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలకు మున్ముందు కూడా మా పూర్తి సహకారం ఉంటుందన్నారు."ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దండు లింగస్వామి, నాయకులు అయితరాజు పెద్దులు, ఏళ్లంకి రమేష్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన

**చండూరు,17ఏప్రిల్,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోగల చామలపల్లిలో, మున్సి పాలిటీలోని 3వ వార్డు లకినేని గూడెంలో గురువారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, రక్తహీనత బాలికలు, చిన్నపిల్లలు ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో లావణ్య కుమారి, ఏసిడిపివో వెంకటమ్మ, ఏఎన్ఎం మంగమ్మ, ఆశావర్కర్లు, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

**చండూరు రూరల్,17ఏప్రిల్,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని శిర్దేపల్లి గ్రామంలో గురువారం ఈజీఎస్ పని స్థలాన్ని ఎంపిడివో యాదగిరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలను ప్రోత్సహిస్తూ ప్రస్తుత రోజువారి వేతనరేటు రూ.307 అని వివరించారు. ప్రతిరోజు పని చేసే కూలీలు రోజు కనీసం 5 గంటలు పని చేయాలని, కొలతల ప్రకారం పని చేస్తే పూర్తి వేతనం లభించేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని సిబ్బందికి సూచించారు. వేతనదారులకు అవగాహన పెంచడం, తగిన మోతాదులో పని చేస్తే పూర్తి వేతనం లభిస్తుందని స్పష్టంగా చెప్పారు. అదేవిధగా నర్సరీలోగల చెట్లను పరిశీలించి మొక్కలు పాడవకుండా సరిగ్గా నీళ్లుపోయాలని కూలీలకు తెలిపారు. ఆయనవెంట ఏపివో శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.



## మాజీమంత్రి జగదీష్ రెడ్డి చేసున్న ఆరోపణను మేము త్రీవంగా ఖండిస్తున్నాం

**తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు అధికారం ఇస్తే కృష్ణ జలాల్లో తెలంగాణ వాట తేలేని అసమర్ధులు వాళ్ళు. వేముల.**



**నకిరేకల్. ప్రభాతవార్త .ఏప్రిల్ 17** నకిరేకల్ పన్నాల గూడెం క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం నడిచిందే. నీళ్ళు .నిదులు, నియామకాల కొరకు. 2014 లో తాత్కాలికంగా 299. టియంసిలను తెలంగాణ కు కేటాయింపు అనుకోని అవే ఇప్పటి వరకు అసంపూర్తిగావస్తున్నాయి,పోయిన పది సంవత్సరాల్లో ఈ జిల్లాకు ఆ మాజీ మంత్రి కృష్ణా నది నుండి చుక్క నీరు తేలేక పోయారు, బ్రహ్మణవెల్లంల, పిలాయిపల్లి, ధర్మరెడ్డి, డిండి, నక్కలగండి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు,అధికారం మీద ఉన్న ధ్యాస. ప్రజల మీద వాళ్లకు ఉండదు,అహర్నిశలు మా మంత్రులు, కష్టాపడుతుంటే నువ్వు పనిలేక అసత్యాపు ప్రచారలు చేస్తూన్నావు,నువ్వు మంత్రి గా చేసిన విద్యుత్ శాఖ మీధ ఎన్ని సార్లు రివ్యూ చేశావు, అంతా ప్రగతిపాలనే అయే నిన్ను మాట్లాడిచ్చేటోడు ఎవడు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటినుండి ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద మా మంత్రులు అనేక సార్లు రివ్యూ చేశారు,ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల పనులన్నీ వేగంగా నడుస్తున్నాయి, జగదీష్ రెడ్డి మా ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు,ఎన్నికల ముందు నాగార్జున సాగర్ మెంటేనేన్స్ చేయ చేతగాన ఆంధ్రా కి ఇచ్చారు,ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ అధికారులు నాగార్జున సాగర్ డ్యాం మీదికి వచ్చి నీరు తీసుకెళ్లంటే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు,ఈ రోజు ఐనా ఆరోజు ఐనా రేళిలీతీ లో మనకు రావాల్సిన వాటా కోసం కోట్లడేది కాంగ్రెస్ పార్టీనే,జగదీష్ రెడ్డి కి నా ఛాలెంజ్ గడిసిన పది సంవత్సరాలో రేళిలీతీ మీరు వాడిన నీటి ఎంత మేము ఎంత వాడమో చర్చలకు సిద్ధామా, ళీలితీది టన్నల్ పట్టించుకోలేదు అని వేముల వీరేశం అన్నారు, ఈ కార్యక్రమంలో పి ఎ. సి .ఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపా సాటి శ్రీనువాస్ యాదవ్, వార్డు కౌన్సిలర్ యా సారపు. లక్ష్మి .వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం

### స్ఫూర్తి ప్రదాత ధైద నాగరాజుకు గౌరవ డాక్టరేట్



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 17** డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టాక్సెస్,అమెరికా దేశం వారిచే ధైదకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానంఈ సమాజంలో ఎంతోమంది జన్మిస్తారు కానీ ప్రజల గుండెలలో కొద్ది మంది మాత్రమే స్థిర స్థాయిగా నిలుస్తారు వారే మీరు, మనం చేసే మంచి పనులే శాశ్వతంగా నిలుస్తాయి సమాజ సేవ సాంస్కృతిక ,కళా, మరియు సాహిత్య రంగానికి విశిష్ట సేవలందించిన వారికి గురువారం గౌరవ డాక్టరేట్ స్వీకరించిన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహా నగరంలో ఆబిడ్స్ నందు సూర్య లేక కాంప్లెక్స్ లో గురువారం "గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.ప్రసాద్ అధ్యక్షతన అవార్డు ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ జీవి వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళారంగాలను ప్రపంచ పటంలో శాశ్వతంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.అందులో భాగంగా నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కెట్‌పల్లి మండలంకి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన ధైద లింగయ్య సాయమ్మ నర్సమ్మ పుణ్య దంపతుల కుమారుడు ధైద నాగరాజు కు సామాజిక సేవ సాంస్కృతిక సాహిత్య కళారంగానికి అందించిన సేవలను గుర్తించి "హానరరి డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్" విభాగంలో డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ టాక్సెస్ అమెరికా వారిచే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చైర్ పర్సన్ డాక్టర్ జీవి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ధైద నాగరాజుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ధైద నాగరాజు ప్రాథమిక విద్యాభ్యాసం జూనియర్ కళాశాల నార్కెట్ పల్లి, డిగ్రీ ఎన్‌జి కళాశాల నల్లగొండ, ఎంబిఏ హైదరాబాద్ లో పూర్తి చేశారు. గత ఏడు సంవత్సరాలుగా సామాజిక సేవ రంగంలో ప్రజల చెంతన ఉన్నాడు. పలు సేవ కార్యక్రమాలకు గాను 2021లో నేస్తం సంస్థ ద్వారా కరోనా కష్ట కాలంలో నిరుపేదలకు సహాయం అందించినందుకు పూలే నేషనల్ సోషల్ సర్వీస్ అవార్డు, 2024లో హోప్ సంస్థ ద్వారా సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా వల్లభ్ బాయ్ పటేల్ జాతీయ పురస్కార అవార్డు, పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డు, కొమ్మూరి చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైమ్ అచివ్మెంట్ జాతీయ అవార్డు లు పొందారు. నార్కెట్ పల్లి పట్టణానికి చెందిన ధైద నాగరాజు చిన్న వయస్సు నుండే సేవ గుణములు అలవర్చుకొని సంఘసేవలో బాగంగా కరోనా సమయంలో నిత్య అవసర సరకులు పంపిణీ చేయడం, అదే సమయంలో చిన్న పిల్లలకు చదువు దూరం కావడంతో తన ఇల్లునే బడి గా చేసి పిల్లలకు చదువు నేర్పడం,ప్రతి ఎలక్షన్ టైంలో ఊరు అమ్మాలాంటిది నోటు కోసం ఊరుని, కన్నతల్లి నీ అమ్ముకోవద్దు అని తన వంతుగా ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రల వద్ద ప్లే కార్డులతో ప్రదర్శించే వారు.జనంలో మార్పుకోసం దృశ్య మాధ్యమాల ద్వారా నా సినిమా 007 యూట్యూబ్ ఛానల్ పెట్టి ప్రజలను కనువిప్పు చేసే విధంగా 9 లఘు చిత్రాలు తీశాడు. ప్రాణాపాయ స్థితిలో రక్తం కావాల్సి వారికి తన స్నేహితులతో నేటికి 300 వందలకు పైగా రక్త దాతలను చేసి,2024 లో "మనం" స్వచ్ఛంధ సంస్థ నిర్వహించి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి క్యాన్సర్ బాధితులను కాపాడాడు.తన వంతుగా 21 సార్లు రక్తదానం చేసి మానవత్యం చాటాడు. మనం స్వచ్ఛంధ సంస్థ ద్వారా పట్టణంలో ఉన్న ప్రముఖులను పెద్దలను దాతలుగా ఏర్పాటు చేసుకొని నిరుపేదలకు నిస్సహాయూలకు బాటసారులకు నిత్యం ఉచితంగా అన్నదానం నేటికి 231 వ రోజు నుంచి జరుపుతున్నారు. ఈ సంస్థ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ ఉంటుందని నానుడి మాటకు సేవలో ధైద నాగరాజు (జీవిత భాగస్వామి )ధర్మపత్ని ధైదక్రిష్ణ ప్రియ,అమ్మ ధైద సాయమ్మ కుటుంబ సభ్యులు మరియు సంస్థల సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించారు. శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది అనే లక్ష్యాన్ని గురి పెట్టినవాడు విజయాన్ని సాధిస్తాడు" అని నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ధైద నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించడం చాలా సంతోషంగా ఉంది, ఏడు సంవత్సరాలుగా సేవ సామాజిక సంస్కృతిక కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు వరించిందని నాకు ఈ గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన డాక్టర్ ఎం.వి.ప్రసాద్ మరియు డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ అమెరికా వారికి ప్రత్యేకంగా మరియు నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మీడియా మిత్రులకు కృతజ్ఞతలుతెలియజేశారు. సేవా తత్పరులు ధైద నాగరాజు గౌరవ డాక్టరేట్ స్వీకరించిన సందర్భంగా సామాజిక ఉద్యమకారులు, కళాభి మానులు సాహిత్య ప్రియులు సామాజిక కార్యకర్తలు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ప్రజా సంఘాల నాయకులు రాజకీయ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం





**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్17** నకిరేకల్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన, కార్య క్రమంలో పాల్గొన్న. ఎమ్మెల్యే వీరేశం పాల్గొన్నారు, అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు, ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నాగయ్య, పి.ఎ.సి.ఎస్ .చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, కౌన్సిలర్ యాసారపు లక్ష్మి వెంకన్న గడ్డం స్వామిరాజు ఉపాధ్యాయుల సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## వనజీవి రామయ్యకు ఘన నివాళులు

*చిట్యాల ఏప్రిల్ 17, ప్రభాతవార్త*



పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కు కుమ్మర సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం గురువారం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య నివాసం కి వెళ్లి అని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. పర్యా వరణ ప్రేమికుడు, వనజీవిగా పేరుగాంచి కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ అవార్డు తీసుకున్న రామయ్య కు ప్రభుత్వ లాంఛనలతో అంత్యక్రియలు జరపకుండా అవమానపరచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## హమాలీ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### యంగలి రామకృష్ణ గౌడ్



**శాలిగౌరారం ప్రభాతవార్త ఏప్రిల్ 17** శాలిగౌరారం లో మరణించిన హమాలీ లు గుడిపాటి సైదులు, బట్టు సతీష్ బాలిశెట్టిగూడెం కుటుంబా లను చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ పరామర్శించి ఓదార్చారు.సైదులు, సతీష్ ల అకాల మరణం కుటుంబాలకు తీరని లోటని, ఒక్కొక్క కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అంద జేశారు. తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాల తో పేద కుటుంబా లకు ఉడతా భక్తిగా ఆర్థిక సాయం చేస్తున్నట్లు రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## శంకరయ్యకు ఎమ్మెల్యే వేముల నివాళి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని



వెలిమినేడు గ్రామానికి చెందిన మెరుగుమల్ల శంకరయ్య ఇటీవల అనా రోగ్యంతో మరణించగా గురు వారం ఆగ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరా మర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్షీ ్మనరసింహ, అంతటి నర్సింహా గౌడ్, పిశాటి భీష్మారెడ్డి, కాటం సత్తయ్య, కోనేటి యాదగిరి, అంతటి రాజు, మల్లేష్, స్వామి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని అయిటి పాముల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కక్కిరేణి భద్రీనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని అయిటిపాములలో జరిగిన 202526 విద్యా సంవత్సరం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ముందస్తుగా గురువారం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా బద్రీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవ జ్ఞులైన బోధన సిబ్బందిచే బోధన జరుగుతుందని నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నారని, విద్యార్థిని విద్యార్థులందరికీ ఉచిత మధ్యాహ్న భోజనం యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అన్ని ఉచితంగా ఇస్తున్నామని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, రాజశేఖర్ రెడ్డి, సౌజన్య, ఉమాదేవి, ధనలక్షి ్మ, విజయనిర్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక అక్రమ కేసులు

**సోనియా,గాంధీ రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**



**నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 17** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించార నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసిసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడి అక్రమంగా చార్జ్ షీట్ నమోదు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈడి, మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూనేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఈడి ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బ నా యించారని ఆరోపించారు. కాంగ్రెస్, పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటు పడే పార్టీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పరచడానికి బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అరాచక పాలన సాగిస్తుందని ధ్వజ మెత్తారు. బిజెపి ప్రభుత్వంలో దేశ సంపదలంతా సంపన్నులు దోచు కుంటున్నారని ఆరోపించారు. దేశం మొత్తం కులగణన చేసి వారికి రావలసిన వాటా కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేక కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈడిని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బ నా యిస్తుందని ఆరోపించారు. దేశ సంపదను దోచుకుంటున్న బిజెపి నాయకులు, సంపన్నులకు కొమ్ముకాస్తున్న వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు పన్నిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతూ అన్ని వర్గాల పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ ఐదు సంవత్సరాలే కాకుండా మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుం దని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్తారని, కేంద్రంలో ఆ ప్రభుత్వం పతనం అవు తుందన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, సమద్, బొజ్జ శంకర్, ఇంతియాజ్ హుస్సేన్, అల్లి సుభాష్ యాదవ్, శ్రీనివాస్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్ అలీ, గురీజ వెంకన్న, ఆలకుంట్ల మోహన్ బాబు, అమేర్, కరుణాకర్ రెడ్డి, కత్తుల కోటి, వంగాల అనిల్ రెడ్డి, దుబ్బ రూప, కందిమల్ల నాగమణి రెడ్డి, బొడ్డుపల్లి సుజాత, నాంపల్లి భాగ్య, దుబ్బ అశోక్ సుందర్, పెరిక వెంకటేశ్వర్లు, గుండగోని సాయి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గుండగోని సాయి, ఇబ్రహీం, పాదం అనిల్, బాబా, పూలే జయకుమార్, సూరెడ్డి సరస్వతి, సుజాత లక్ష్మి, లక్ష్మీ బాయ్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం చారిత్రాత్మక చట్టం: ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

***దేవరకొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*** భూ భారతి చట్టం చారిత్రాత్మక చట్టం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. భూ భారతి చట్టం( భూమి హక్కుల రక్షణ చట్టం 2025 ) పై ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న రైతు వేదికలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి రైతుకు మేలు జరిగే లా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతుల భూముల సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించు కోవచ్చని తెలిపారు. రైతుల భూ సమస్యలతో పాటు, ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలను దీని ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. గ్రామంలో సమస్యలన్నీటిని రెవెన్యూ వ్యవస్థ ద్వారా పరిష్కరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. భూ భారతి చట్టంపై గ్రామ గ్రామాన రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని, 100 సంవత్సరాల వరకు ఈ చట్టం ఉపయోగ పడుతుందని ఆయన చెప్పారు. భూభారతి చట్టంలోని సెక్షన్లు, షెడ్యూళ్లు అందరికీ అర్థమయ్యే విధంగా సులభమైన రీతిలో చట్టాన్ని తీసుకు రావడం జరిగిందని ,రైతులు దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు . చట్టం చేసే ముందు రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని, నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేయడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు అనేక ప్రయోజనాలను ఈ చట్టంలో కల్పించడం జరిగిందని ,ఇకపై భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని ఆయన తెలిపారు. భూ భారతి చట్టంతో భూమి కలిగిన రైతులకు భూమి మీద హక్కును కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూమి కలిగిన ప్రతి పేదవాడికి దీని వల్ల మేలు కలుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని ,సన్నధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, అదే ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేదలకు పంచుతున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు, కులగనన, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకు తుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ సేవలో లాగే భూ భారతి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగు తుందని వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్స్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , అయితే భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూ భారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31 వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి లు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి

..కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చింతపల్లి,17ఏప్రిల్,ప్రభాతవార్త:** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం(భూమి హక్కుల రికార్డు చట్టం) 2025పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, జిల్లా కలెక్టర్ త్రిపాఠి హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2నుండి భూ భారతి చట్టం పోర్టల్ పని చేస్తుందన్నారు. భూములకు సంబందించిన సమస్యలపై రైతులు మీ సేవలో లాగా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏదైనా సమస్య పరిష్కారానికి ధరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేకపోతే చలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్‌డివిజన్‌పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూ భారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్లినప్పుడు భూములకు సంబందించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్లో సమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ ఈ చట్టంలో మ్యుటేషన్‌లు ఆటోమెటిక్‌గా అవుతాయని, 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిక్‌గా మ్యుటేషన్ జరుగుతుందని అన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబందించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున్న అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబందించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డీవో కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులు సమర్పించి పరిష్కరించుకోవచ్చని ,ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంద్వారా భూములకు సంబందించిన అవినీతిని అరికట్టి రెవెన్యూశాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడీషనల్ కలెక్టర్ శ్రీనివాస్, దేవరకొండ అడీషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపిడివో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసన సభ్యులు యాదగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు భూభారతి చారిత్రక మార్పు

**సులభతరంగా భూ సమస్యలు పరిష్కారం**

**ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబానికి కీలక బంధం భూమి**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

*నేరేడుచర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త*





రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా అమలు చేస్తున్న భూభారతి చారిత్రక మార్పు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్ల లోని ఎస్ఆర్ ఫ్రైడే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 14 నుండి భూభారతి చట్టం నిబంధనలు అమలు చేసిందని, ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు భూభారతిలో సులభతరంగా పరిష్కారం అవుతాయని వెల్లడించారు, వ్యవసాయ రంగం 90 శాతం భూమి పైనే ఆధారపడి ఉంటుందని, ప్రతి వ్యక్తి కి ప్రతి కుటుంబానికి కీలక బంధం భూమేనని పేర్కొన్నారు, భూభారతి ద్వారా వివిధ రూపంలో సులభతరంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు, అతి తక్కువ సమయంలో మేధావులతో ప్రజలతో అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వం భూభారతి చట్టాలను రూపొందించిందని తెలిపారు, భూ సమస్యలను తహసిల్దార్, ఆర్ డి ఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్ లు ఆయా స్థాయి సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించే అవకాశం ఏర్పడిందని వివరించారు, భూభారతి పోర్టల్ లో అన్ని రకాల భూసంబంధిత సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు నేరేడుచర్ల మండలంలో 1126 సాదా బైనామాలు పెండింగ్ లో ఉన్నాయని భూభారతి ద్వారా అవి పరిష్కారమైతావని తెలిపారు, 2014 జూన్ 2 ముందు వ్యవసాయ భూమిని సాధా బైనామా ద్వారా కొనుగోలు చేసి గత 12 సంవత్సరాలుగా అనుభవంలో ఉంటూ 12102020 నుండి 10 112020 వరకు క్రమబద్ధీకరణ కోసం సన్న చిన్న కారు రైతుల దరఖాస్తులపై విచారణ చేసి అర్హత ఉన్న వారికి సర్టిఫికెట్లు జారీ చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు, పలువురు రైతులు భూ సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు, మొదట అదనపు కలెక్టర్ పరసు రాంబాబు మాట్లాడుతూ ఎలాంటి వివాదాస్పదమైన భూ సమస్యలు నూరు శాతం భూభారతిలో పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు, ప్రభుత్వం నిపుణులకు 15 నెలల పాటు అధ్యయనం చేసి త్వరితగతిన సులభంగా భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతిని అమలు చేసిందని తెలిపారు, భూభారతి పోర్టల్ సమాచారం గురించి రైతులకు స్క్రీన్ ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు, ఈ సమావేశానికి తహసిల్దార్ సురగి సైదులు అధ్యక్షత వహించగా హుజూర్ నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, వ్యవసాయ సహాయ సంచాలకులు రవి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి మ నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, వ్యవసాయ అధికారి జావేద్, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మోనిక, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కౌన్సిలర్లు షేక్ బాషా, రణపంగా నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలి

**- హుజూర్‌నగర్‌లో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం**

**- జిల్లా జడ్జి రాధారాణి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*





కోర్టులలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమిష్టిగా కృషి చేయాలని హైకోర్ట్ న్యాయమూర్తి, జిల్లా ఫోర్ట్ ఫోలియో న్యాయమూర్తి రాధారాణి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైకోర్ట్ న్యాయమూర్తులు జస్టిస్ వినో ద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజనలతో కలిసి వర్చ్‌వల్‌గా అదనపు జిల్లా న్యాయస్థానాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో ఎన్నో పెండింగ్ కేసులు ఉండటం వల్ల వాటిని పరిష్కరించడానికి నూతన కోర్టులు మంజూరు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాము ల రాంరెడ్డి, న్యాయవాదుల అభ్యర్ధన మేరకు కొత్త కోర్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. న్యాయస్థానం ఏర్పాటువల్ల కేసుల జాప్యం తగ్గి వివాదాలను త్వ రితగతిన పరిష్కరించుకునే అవకాశం లభించినట్లు తెలిపారు. కోర్టులలో పెండింగ్ కేసులు పరిష్కరించడానికి అదనపు కోర్టు మంజూరైతే తప్ప కొత్తగా న్యాయమూ ర్తిని నియమించడం జరగదని అందుకే పెండింగ్ కేసుల పరిష్కారం కోసం హైకోర్టు కొత్త కోర్టును మంజూరు చేసినట్లు తెలిపారు. నూతన కోర్టుల సముదాయం, న్యాయమూర్తుల వసతి గృహాలు నిర్మాణం కొరకు స్థలసేకరణ విషయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి చేసిన కృషితో 4 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని ఇది ఎంతో అభినందించదగ్గ పరిణామం అన్నారు. హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్ సరాలుగా న్యాయవాదులు నూతన కోర్టు కోసం చేస్తున్న కృషి న్యాయస్థానం ప్రారంభంతో ఫలించినట్లయిందని భావిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పాలకీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపా లెం పోలీస్‌స్టేషన్ల పరిధిలో క్రిమినల్, సివిల్ కేసులు మొత్తం 3,067 కేసులను నూతనంగా ఏర్పడ్డ కోర్టు పరిధిలోకి పరిష్కారం కొరకు బదిలీ చేస్తున్నట్లుతెలిపారు. అనేక న్యాయస్థానాల్లో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల ఎంపిక కోసం జరిగిన పరీక్షలలో అభ్యర్థులు అనుకున్న స్థాయిలో ప్రతిభ చూపకపోవడంతో భర్తీ ప్రక్రియ సంపూర్ణంగా చేయలేకపోతున్నట్లు తెలిపారు. యువ న్యాయవాదులు న్యాయమూర్తులుగా ఎంపిక కావడానికి పూర్తి స్థాయిలో సన్నద్ధమై కృషి చేసి న్యాయ మూర్తులుగా ఎంపిక కావాలని సూచించారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యాంశ్రీ మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతానికి అదనపు జూనియర్ సివిల్ కోర్టు మంజూరు పట్ల హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ తరుపున హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోర్ట్ ఫోలియో జడ్జి రా ధారాణితోపాటు హైకోర్ట్ న్యాయమూర్తులను, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యాంశ్రీని న్యాయవాదులు, ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలు, బొకేలతో సన్మా నించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యా o కు మార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్లు, న్యాయవాదులు, న్యా య్ ం శా ఖ , పో లీ స్ , రె వి న్యూ , ఎక్సై జ్, విద్యుత్, ఇతర అధికారులు, సిబ్బంది

# ఉర్దూ టీచర్‌కు అభినందనలు

*మేళ్లచెరువు ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



స్థానిక ఉర్దూ పాఠశాలలో గురువారం జరిగిన అభినందన సభలో మండల విద్యాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తూ జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి పొందిన తమ్మీన్‌ను అభినందిస్తున్నామని, ఆశీర్వదిస్తున్నామని హర్షధ్వానాల మధ్య అన్నారు. జూనియర్ లెక్చరర్‌గా విద్యార్థులకు మంచి సేవలందించాలని కోరారు. ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పొనగండ్ల నారపరెడ్డితోపాటు స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

# ఘనంగా పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, పాలాభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్ర శర్మ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



*ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో గ్రామీణ వైద్యుల 8వ వార్షికోత్సవ కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఎనిమిదో వార్షికోత్సవ మహాసభ ఈనెల 22న బోనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర అధ్యక్షుడు పోనుగంటి హనుమంతరావు, తదితరులు హాజరవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు చింతకింది శివ కిరణ్, ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ చింతకింది మురారి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పెంటయ్య, సిహెచ్ వెంకటేష్, పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలి



*తుర్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి, వేల్పుపల్లి, వెంకటాపురం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామాల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రఘు, యూత్ అధ్యక్షుడు రమేష్, జిల్లా నాయకులు పాంగల్ బాలకృష్ణ, రాజారాం నాయక్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యా బోధనను, పథకాలను ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



రామాపురం గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యా యులు భూక్యా రాములు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, ప్రభుత్వ పథకాలను నాణ్యమైన మంచి విద్యా బోధనను ఉపయోగించుకోవాలని కోరారు. ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, ఉచిత దుస్తులు, డ్రస్‌కోడ్ విద్యార్థులందరికీ అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలు, ఇంకా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థు లకు మంచి భవిష్యత్ ఉంటుందని, తల్లిదండ్రులంతా తమతమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పథకాలన్నీ పొందాలని కోరారు. ఈ కార్యక్రమా ల్లో కొట్టె రవీంద్రరావు, పిన్ని మధు, బాలయ్య, వియ్యాల నాగేశ్వరరావు, బొగ్గారపు మదన్‌మోహన్, అర్వపల్లి హనుమంతరావు, భాస్కర్‌రావు, బాలాజీ, రిహానా, శ్రీనివాసరా వు, చంద్రశేఖర్, ఉపేందర్, గంధం రంగారావు, అరుణకుమారి, వీరయ్య, ఎల్లయ్య, ఆంజనేయులు, షబానాతోపాటు ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

హార్ట్‌స్ట్రోక్(కార్డియక్ అరెస్ట్) లక్షణాలతో పేషంట్ ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పుడు కేవలం రెండు గంటల వ్యవధిలోపుతగిన వైద్య అందితేనే పేషంట్ ప్రాణాలతో బయటపడతాడని ప్రభుత్వం అరోగ్యశ్రీ ద్వారా తమ అసుపత్రిలో అందించే ఈ గుండె సంబంధిత వైద్యాన్ని పేషంట్స్ సద్వినియోగం చేసుకోవాలని జ్యోతి హాస్పిటల్ ఎండి డాక్టర్ మువ్వా రామారావుఅన్నారు. బుధవారం తమ అసుపత్రిలో అరోగ్యశ్రీ, ఇతర అత్యావసర వైద్య సేవలపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోఅయన మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలో 1996లో తాము జ్యోతి హాస్పిటల్‌ను ప్రారంభించిన నాటి నుండి క్రమంగాగుండె, కాలేయం, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఇతర ప్రత్యేక విభాగాల్లో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. మూడుదశాబ్ధాల క్రితమే



ఉమ్మడి ఏపిలో ఎక్కడ లేని విధంగా అ రోజుల్లో ఖర్చుకు వెనకాడకుండా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ఎంతో మందిప్రాణాలను కాపాడినట్లు చెప్పారు. రహదారి, ఇతర ప్రమాదాలు, అత్మహత్య తదితర ప్రాణపాయ పరిస్థితుల్లో ఉన్న రోగులుహైద్రాబాద్‌కు వెళుతూ మార్గం మధ్యలోనే ప్రాణాలు విడుస్తున్న వారు ఎంతో మంది ఉన్నారని..ఈ ప్రాంత ప్రజలకు సత్వర నాణ్యమైన మెరుగైన వైద్య సేవలందించి ప్రాణాలను కాపాడుతున్నామన్నారు. అసుపత్రి ప్రారంభ సమయంలోనే వెంటిలేటర్,పేషంట్లను తరలించేందుకు ప్రత్యేకంగా అంబులెన్స్, కొద్దికాలం తర్వాత డయాలసిస్ పరికరాలతో పాటు ఇటీవల గుండె సంబంధిత,గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యానికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను తీసుకరావడంతో పాటు అ విభాగాల్లో నిపుణులైనడాక్టర్లను 24 గంటల పాటు అసుపత్రిలో అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎమర్జెన్సీ వైద్య సేవలకు ఇక్కడి ప్రజలు హైద్రాబాద్‌వంటి మహానగరాలకు వెళ్తూ ఇబ్బంది పడకుండా ఈ అసుపత్రిలోనే అరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.నార్మల్ డెలివరీలతో పాటు అరోగ్యశ్రీ ద్వారా సుమారు 400లకు పైగా గుండెకు సంబంధించిన అపరేషన్లు చేసి సక్సెస్ చేసినట్లు చెప్పారు.ఈ సమావేశంలో డాక్టర్లు మువ్వా జీవనజ్యోతి, ఎం.వెంకటేష్,శ్రీహర్ష, అదిల్‌భాష, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

### ప్రతిభ చాటిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



నాసాస్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్-2025 జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షలో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కేశవనగర్‌కాలనీలో గల శ్రీ చైతన్యస్కూల్(ఐ.పి.యల్‌బ్రాంచ్) విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. ప్రఖ్యాత కాంటెస్ట్‌లో పాల్గొని విజేతులుగా నిలిచిన పాఠశాల విద్యార్థులు సూదిరెడ్డి కనిష్కరెడ్డి,నిత్యశ్రీ, అర్యశ్రీ,దీక్షిత, థామస్వి, సంహిత, మనీష్‌రెడ్డి, దేవరాజ్, అక్షిత, సాయిచరణ్‌లను మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్,మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్యలు గోల్డ్‌మెడల్, మెమోంటో, సర్టిఫికెట్స్‌తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న అధునికసాంకేతికతను వినియోగించుకొని విద్యతో పాటు విజ్ఞానంశాలలో తమ మేధస్సును పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం సుధాకర్, అర్ఐ సుజిత, జోనల్ కో-అర్డినేటర్‌నాగేంద్ర, పాఠశాల ప్రిన్సిపల్, అర్. శ్రీనివాసచారి, ఐపిఎల్ ఇంచార్జి ఏ.శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులుహాఫిజ్, ప్రశాంత్, భార్గవి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి



*మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

ఎన్నికల సందర్భంగా వికలాంగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలనివికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ డిమాండ్ చేశారు. విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు ఎండి అహ్మద్‌ఖాన్ అధ్యక్షతన గురువారం మిర్యాలగూడలో జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో ప్రకటించిన మేరకు వికలాంగుల చేయూతన పెన్షన్ రూ.6వేలకు పెంచి సంక్షేమశాఖ ఏర్పాట్లు చేయాలని,బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయడంతో పాటు డబుల్‌బెడ్ ఇండ్ల కేటాయింపులో మొదట ప్రాధాన్యత కల్పించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఈనెల 19న జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి వికలాంగులు అధిక సంఖ్యలో తరలిరావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్యరెడ్డి, రాచూరి సైదులు,గుగులోతు మదన్‌నాయక్, వల్లందాస్ శ్రీను, రత్నకుమారి, ఎండి కలీమ్, సుధాకర్‌రెడ్డి, సైదిరెడ్డి,కిషన్‌నాయక్, షర్ఫుద్దీన్, ఎస్‌కె గౌస్, జలీల్, నసిరుద్దీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



*మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతలైన డాక్టర్స్‌కాలనీ, కూరగాయాల మార్కెట్, బస్టాండ్ తదితర ప్రదేశాల్లో డ్రైనేజీ, పారిశుద్ధ్యం సమస్యలు లేకుండాఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు రివ్యూలు చేయనున్నట్లుపేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహశీల్దార్ హరిబాబు, పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోను జీవితం నేత్రదానంతో అదర్శం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో మరణించిన గుంటి అదినారాయణ కుటుంబ సభ్యులు తన కండ్లు దానం చేసి మరణించి జీవించాడు.వివరాలు పరిశీలిస్తే కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు మామ అదినారాయణ గురువారం యోగాకి వెళ్లి వస్తూరోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులు అదినారాయణ కండ్లు దానం చేసి రెండుజీవితాల్లో వెలుగులు నింపారు. బాధిత కుటుంబాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్‌లు పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, లక్ష్మణ్, చక్రీ, ఔట శ్రీను, శరత్ తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

## టీయూడబ్ల్యూజే ( ఐజేయు) భువనగిరి కమిటీల ఎన్నిక

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



:టీయూడబ్ల్యూజే (ఐజేయు) భువనగిరి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఎన్నికకు సమావేశం ఏర్పాటు చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఎలిమినేటి జహంగీర్ సమక్షంలో గురువారం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంబ నరసింహులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు కృషి చేయాలని కోరారు. అనంతరం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారాన్ని అందుకున్న సీనియర్ జర్నలిస్ట్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జీవి శ్రీనివాస్ ను సత్కరించారు.ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా మరికొండ మల్లేశం, ఉపాధ్యక్షులుగా చింతపందు రాజు, ఎండి సుజాయుద్దీన్, గుర్రాల శివ, ప్రధాన కార్యదర్శిగా కందుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా సోమ రాజిరెడ్డి, గోపే మహేష్, ఎండి జాకీర్, కోశాధికారి జి శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా ఎండి మహమూద్, బి శ్రీనివాస్ రెడ్డి, ఎండి సలావుద్దీన్, గాయపాక శివకుమార్.ఎలక్ట్రానిక్ మీడియా కమిటీఅధ్యక్షుడిగా పాములపర్తి లక్షీ ్మనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి, మాడుగుల శంకర్, ఎండి ముజీబ్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ చరణ్, సహాయ కార్యదర్శులుగా మెరుగు అనిల్, కూరెళ్ళ శ్రీనివాస చారి, వీరెల్లి రమేష్, కోశాధికారిగా నిమ్మల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కోనేటి చంద్రమోళి, ఎండి ఖదీర్, మహంకాళి సురేష్, మోత్కూరు నరసింహ చారి ఏకగ్రీవంగా

## జిల్లా సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి:



*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, పభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతురావు, డిసిసిబి చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మండలంలోని రైతులతో పాటు వ్యాపారస్తులు ఖాతాదారులుగా చేరి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడగలరని అన్నారు. అదేవిధంగా బ్యాంకు నిర్వాహకులు ఖాతాదారులకు ఉత్తమ సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంధమల జహంగీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేంద్ర గుప్తా, మాజీ ఎంపిటిసి తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, ముద్దసాని సిద్ధులు గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, గుండె గాని ఐలయ్య గౌడ్, కూరెళ్ళ అనిల్, పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ృ చెంచులక్ష్మి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు ఏజిపిగా రేణుకాదేవి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన రెండవ అదనపు జిలా ్ల న్యాయస్థానం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి)గా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన శ్రీనివాసుల రేణుకాదేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా రేణుకాదేవి ప్రస్తుతం సీనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా కొనసాగుతుండగా ఇక నుండి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి సైతం ఆమె ఏజిపిగా వ్యవహరించనున్నారు. రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి మరొకఏజిపి నియామకం జరిగేంత వరకు ఆమె తమ విధులను నిర్వర్తించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏజిపిగా రేణుకాదేవి నియామకం పట్ల హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డితోపాటు న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు,జక్కుల నాగేశ్వరరావు,నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి,కుక్కడపు బాలకృష్ణ,బుడిగె నరేష్, పసుపులేటి వీరు,మునగపాటి గోపీనాథ్,గొట్టె ప్రశాంత్,ప్రదీప్తి, శ్రీలక్ష్మి,రమాదేవి,దీపిక,సంధ్య,ఇతర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసి ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా పశువులకు టీకాల కార్యక్రమం ఈనెల 14 నుంచి మే 15 వరకు నిర్వహిస్తున్న

ట్లు పశువైద్యాధికారి కె.శ్రీనివాసరెడ్డి పట్టణంలోని పశువైద్యశాలలో నిర్వహించిన గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలంగాణవ్యాప్తంగా గాలికుంటు రహిత తెలంగాణ కోసం చేస్తున్న పశువైద్య టీకాల కార్యక్రమం పశువుల యజమానులు ఉపయోగించుకోవాలని సూచించారు. టీకాలు వేయించుకోవడంవల్ల వ్యాధి పూర్తిగా నియంత్రించడంతోపాటు పాల ఉత్పత్తి, శ్రమ సామర్థ్యం యొక్క ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు తమ పశుసంపద వ్యాధులతో చ నిపోకుండా ఆర్థిక నష్టం జరగకుండా ఉంటుందన్నారు. ప్రతి పాడి రైతు ఆరు నెలలకొకసారి పశువులకు టీకా వేయించాలని అలాగే ప్రతి పశువుకు టీకా వేసిన త ర్వాత ట్యాగ్ వేస్తారని ఈ టీకాలు పశువైద్యశాలల్లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువుల యజమానులు ఉదయం 10 గం.లలోపు ఇంటి వద్దనే ఉం చుకొని టీకాలు వేయించుకునే అవకాశం కూడా ఉందని, ఇతర వివరాలకు పశువైద్యశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కృష్ణారెడ్డి మరణం బాధాకరం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ పట్టణ కార్యదర్శి చిటా ్యల కృష్ణారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందటం బాధాకరమని పలువురు సిపిఎం, కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందిన కృష్ణారెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడి ్డ,నాయకులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదు

## స్థానికులకు టోల్ రుసుము రద్దు చేయాలి

నేరేడుచర్ల ఏప్రిల్ 17



జడ్చర్ల భద్రాచలం జాతీయ రహదారిపై ఆలగడప టోల్ గేట్ రుసుమును స్థానికులకు రద్దుచేసి ఉచిత ప్రయాణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం నేరేడుచర్లలో భూభారతి అవగాహన సదస్సు కు వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ కు వినతి పత్రాన్ని అందజేశారు, ఆలగడప గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలో టొల్ రుసుము లేదని ప్రకటించి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వాహనాలకు 85 రూపాయల టోల్ రుసుము వసూలు చేస్తున్నారని, గతంలో ఉన్న టోల్గేట్ యాజమాన్యం నేరేడుచర్ల వాహనదారులకు ఉచిత రాకపోకలు కల్పించిందని, ప్రతినిత్యం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వాహనదారులు ప్రతినిత్యం మిర్యాలగూడకు వెళ్లాల్సి ఉంటుందని దీంతో టోల్ రుసుం అధిక భారం అని, స్థానికులకు ఉచిత ప్రయాణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు, వినతి పత్రం అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సామాజిక కార్యకర్త యారవ సురేష్ తదితరులు ఉన్నారు

## వెంకటేశ్వర్ల నియామకం పట్ల హర్షం

గరిడేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా ప్రభుత్వం వర్రె వెంకటేశ్వర్ల యాదవను నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సైదులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సమాచార హక్కు చట్టం 2005 మాజీ కమిషనర్ గా పనిచేసిన వర్రె వెంకటేశ్వర్ల యాదవను పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా మరిన్ని సేవలు అందించే అవకాశం దక్కిందని ఆయన తెలిపారు. వర్రె వెంకటేశ్వర్లను హైదరాబాదులోని ఆయన నివాసంలో చింతకాయల సైదులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:





హుజూర్ నగర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులను గురు వారం ఎన్నుకున్నారు. పట్టణంలోని రియల్ ఎస్టేట్ ఆఫీసు లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ కు రెండవసారి అధ్యక్షుడిగా బొడ్డు గోవింద రా వు, ప్రధాన కార్యద ర్శిగా వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఉపాధ్యక్షుడుగా వై. లింగరాజు, కోశాధికారిగా శెట్టి శ్రీనివాస్, కార్యదర్శులు గా నారబోయిన నరసింహారావు ఓరుగంటి మధు, లక్ష ్మణ్, ఎగ్జి క్యూటివ్ నెంబర్లుగా కర్నాటి నాగేందర్ రెడ్డి, కొత్తూరు బ్రహ్మ చారి, భీమిశెట్టి రవి, వెంకటర త్నం, గౌరవ సలహాదారుగా కర్నే శ్రీనివాస్, సత్యనారాయణ కంబాల శ్రీనివాస్, యోహాన, లీగల్ అడ్వైజర్ గా ధూళిపాల శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

## సాముల రాంరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తీసుకు రావడంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో విశేషంగా కృషి చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డిని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హుజూర్‌నగర్ కోర్టుల ప్రాంగణంలో కలిసి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్,జక్కుల మల్లయ్య,నవీన్,చంటి,కస్తాల దిల్ తదితరులు పాల్గొన్నారు.




## పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి.



నేరేడుచర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త

గర్భవతులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారము, చిరుధాన్యాలను తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి ృ అన్నారు, ఆమె గురువారంపోషణ పక్షంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,2, 5 అంగన్వాడీ కేంద్రాలలోపోషణ పక్షంలో అన్నప్రాసన, గర్భవతులకు బాలింతలకు పలు సూచనలు చేశారు. తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పోషక విలువలు నష్టపోకుండా ఎలా వంట చేసుకోవాలి చేసి చూపించారు. ప్రతి ఇంట్లో కనీసం ఐదు రకాలైన మొక్కలు నాటి పెంచాలన్నారు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి బాలామృతం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోఆశ కార్యకర్తజి.గురువమ్మ అంగన్వాడి టీచర్ ఉపేంద్ర, పుష్ప ,పద్మ , తల్లులు పాల్గొన్నారు

## మే డే ను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల ఏప్రియల్ 17



ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మే 1న నిర్వహించే మేడేను విజయవంతం చేయాలని సిపిఎం నేరేడుచర్ల పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. గురువారం స్థానిక అరిబండి భవన్ లో నిర్వహించిన పట్టణ సిపిఎం కమిటీ సమావేశంలో మాట్లాడుతూప్రపంచంలో మొట్టమొదట అమెరికాలో ఫిలి డెల్ఫియా లో పని గంటల తగ్గింపు కోసం ప్రారంభమైన ఉద్యమాన్ని కార్మికులు ఉదృతం చేసి పరిశ్రమలను స్తంభింప జేసారన్నారు. ఉద్యమాన్ని అదుపు చేయలేక అమెరికా 1837 వ సంవత్సరంలో రోజుకు 8 గంటల పని దినాన్ని అమెరికా ప్రభుత్వం శాసనబద్ధం చేసిందన్నారు.మే ఒకటో తారీఖున జరుగు మేడే ని నేరేడుచర్ల పట్టణ మండల కార్మికులు వ్యవసాయ కార్మికులు, రైతాంగం, నిరుద్యోగులు, యువకులు, కాంట్రాక్టు కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం నేరేడుచర్ల మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మొగిలిచర్ల రుద్రమ్మ, అనగంటి మీనయ్య, సట్టు వెంకన్న, దోరేపల్లి వెంకటేశ్వర్లు, వాసా సంపత్, ఎస్ కే హఫీజ్, గుర్రం ఏసు,సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించాలి

నేరేడుచర్ల ఏప్రిల్17 ప్రభాత వార్త



విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో అభ్యసించాలనిశ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు, విద్యార్థులు చిన్నప్పటినుండే చదువుపై శ్రద్ధ పెట్టి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఆయన కాన్వకేషన్ సర్టిఫికెట్లు అందజేశారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అవయవ దానం చేయండి, మరణించి జీవించండి

ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త



అవయవ దానం చేయండి,మరణించి కూడా జీవించాలని తెలంగాణ రాష్ట్ర నేత్ర,శరీర,అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. గురువారం ఆయన ఆలేరులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 20 ,ఆదివారం రోజున ఆలేరులో జరిగే జిల్లా స్థాయి సమావేశానికి ,వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు,రక్త దాతలు,సామాజిక కార్యకర్తలు హాజర్ కావాలని కోరారు.అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని,రక్తదానం చేయడం తో పాటు,మరణించిన అనంతరం నేత్ర,అవయవ ,శరీరాన్ని దానం చేసి, ప్రాణ దాతలుగా కీర్తి గడించాలన్నారు. మరణానంతరం తమ శరీరాన్ని స్వచ్ఛందంగా దానం చేసే వారు,తమ అంగీకార పత్రాలను ,ఈ సమావేశంలో అందజేయ వచ్చన్నారు.ఈ సమావేశంలో దేవేందర్,రామన్న,వెంకట్ ,సాయి తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన



మోటకొండూర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన తోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు ఎం ఈ ఓ రఘురాం రెడ్డి తెలిపారు మండల కేంద్రంతో పాటు ఆరెగూడెం, వర్టూరు, మహబూబ్ పేట గ్రామంలో జయశంకర్ బడిబాట నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు నమ్మకాన్నిపెంచి, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చే చక్కని బోధన,డిజిటల్ తరగతులు, విశాలమైన ఆటస్థలం, దూర ప్రాంత విద్యార్థు లకు ట్రావెలింగ్ అలవెన్సు, మరియు 6,7,తరగతులు బాల బాలికలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ప్రతి విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లు, రుచికరమైన భోజనం, రాగి జావా విద్యార్థులు అందరికి అందిస్తున్నామని ప్రతి విద్య సంవత్సరం పదవ తరగతి లో 100!!ఉత్తీర్ణ సాధిస్తున్నామని తెలిపారు ఉపాధ్యాయులు కలకోట రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అండాలు, ఆచంట భాగ్యశ్రీ, రాజశేఖర్ రెడ్డి,మంచాల భవాని, సుధారాణి, గండ మళ్ళ విశ్వరూపం,నాతి మల్లేశం, చోళ్ళేటి శ్రవణ్ కుమార్, ఎండీ ఫరూక్, బొల్ల శ్రీలత, రమేష్, లు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం

..ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త

గ్రామల ఇందిరమ్మ ఇండ్లకమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అదికారులతో గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశం మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక తదితర అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి గోపాల్, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,ఎంపీవో అనురాధ, కమిటీ సభ్యులు బంధ్రు జహాంగీర్, ఆంజనేయులు, బుగ్గ నవీన్, బోడనరేష్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల దత్తాయపల్లి, వెంకటాపురం, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పట్టు నాయక్, ఏవో ఉమాశ్రీ, ఏపిఎం యాదగిరి, ఏఈవోలు జెస్సి, పృథ్వీరాజ్, సీసీ పరశురాములు, సెంటర్ ఇన్చార్జ్ లు సరిత, స్వాతి ,శ్రీలత, గ్రామాల రైతులు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో తల్లులు, కిశోర బాలికల సమావేశం



రాజపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పోషణ్ పక్వాడలో భాగంగా గురువారం రాజపేట సెక్టార్ లోని పాముకుంట అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల కిషోర్ బాలికల సమావేశం ఏర్పాటు చేసి వారికి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు శాంత, కళ్యాణి , కృష్ణ లీల మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి ప్రతి ఒక్క బిడ్డ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,తల్లులు, కిశోర బాలికలు,పిల్లలు పాల్గొన్నారు

## అనుమతి లేని ఇసుక డంపుల స్వాధీనం



రాజాపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని రైస్ మిల్ ఆవరణలో అనుమతులేని ఇసుక డంపులను గురువారం తహసిల్దార్ పరిశీలించి సీజ్ చేశారు. సంబంధిత మిల్లు యాజమాన్యం అందుబాటులో లేకపోవడంతో విచారణ జరుపుతున్నారు. సుమారు 250 ట్రాక్టర్ల ఇసుక డంపులు ఉన్నాయని తహసిల్దార్ తెలిపారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ రమేష్, ఏఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

## అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన



ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు మున్సిపాలిటీ 7 వ వార్డు శ్రీ లక్ష్మీ భారత్ గ్యాస్ ముందు అవగాహన కార్యక్రమం నిర్వహించాము అని ఇంచార్జ్ అధికారి బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలు పలు సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టెక్నీషియన్ ఆలేటి మల్లేశం, వి. నరేష్, ఎం. నరేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభకోణాలతో సాగిన యూపీఏ ప్రభుత్వం

రాజాపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు అనేక కుంభకోణాలతో ప్రభుత్వాన్ని కొనసాగించిందని బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ విమర్శించారు. గురువారం రాజపేటలో విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణకు హాజరు కావాల్సి ఉండగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభాసు పాలు అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెలికాప్టర్ కుంభకోణంలో 2జి స్పెక్ట్రమ్లో కుంభకోణాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కేసులో ఉన్నందుకు పదే పదే మీడియా సమావేశాలతో వారిని వెనకేసుకొస్తు న్నారన్నారు. గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటన్నారు. చెట్లను నరకడానికి గల కారణాలపై సుప్రీంకోర్టు ప్రశ్నకు సమాధానం చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకులు నేరటి చంద్రమోహన్ డిమాండ్ చేసారు. ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు మెదపడం లేదని, హిమాచల్ ప్రదేశ్ లో గ్యారెంటీల పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని ఒక్క గ్యారెంటీని అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ కర్ణాటక పరిస్థితి కూడా ఈ విధంగా ఉందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చంద్రమోహన్ అన్నారు.

యాదగిరి గుట్ట వార్త



## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఆలేరు మండలం గొలనుకొండ, నుండి ఆలేరు వరకు, 13కిలోమీటర్లు ల, బీటీ రోడ్డు మూడు కోట్ల 50 లక్షల రూపాయల ఆర్ అండ్ బి శాఖ నిధులతో బీటీ రోడ్డు పనులను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గురువారం లో ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నిరుపేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు దూసుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ బహదూర్ పేట వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,కుళ్ళ సిద్దులు, సత్తయ్య, ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షులు ఉత పవన్,సంగి రంజిత్,కాసుల భాస్కర్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



రాజాపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాంతాల అభివృద్ధి కొరకై ప్రతి ఒక్క టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పోరాటం చేయాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజాపేట లో 18వ, తేదీ శుక్రవారం బి. ఆర్. ఎస్. పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ కోసం రాజాపేట చెలిమెడి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ విస్తృతస్థాయి సమా వేశం 18వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ సందిల భాస్కర్ గౌడ్, అంకతి సుదర్శన్,పట్టణ శాఖ అధ్యక్షు లు బెడద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కర్ణాకర్ రెడ్డి, గంధ మల్ల సురేష్, అంకతి నరసయ్య, పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన గల వ్యక్తులకు సన్మానం

రాజాపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణికుంట తాజా మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో వాజపేయ్ శతజయంతి ఉత్సవంలో భాగంగా సీనియర్ కార్యకర్తలను, కుల పెద్దలను ఆధ్యాత్మికత భావం కల్గిన వ్యక్తులను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భీమగాని శివ గౌడ్, రేగొండ మాధవులు, బండి సిద్దులు, కోరుకొప్పుల అంజయ్య, బూర్గు రాణి,మెండు భగవాన్ రెడ్డి, బొడ్డు భాస్కర్, జంగిటి శ్రీను పిల్లుట్ల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

నాగారం ఏప్రిల్ 17 ప్రభాతవార్తా

జ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నాగారం మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహా రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రం తో పాటు నాగారం బంగ్లా గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది అన్నారు. ప్రజాస్వామ్యవాదులు మేల్కోని బి జె పి కుట్రలను తిప్పికొట్టలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మార్పు వలన దేశానికి జరిగే నష్టాన్ని రాహుల్ గాంధీ ముందుగానే పసిగట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు వీరయ్య యాదవరెడ్డి రజనీకర్ రెడ్డి



వెంకటబిక్షం దశరథ మల్లేష్ వెంకన్న అంజయ్య పరమేశ్వర్ మలుసూర్ శ్రీను సోమయ్య ప్రతాప్ బాలకృష్ణ ఏక స్వామి వెంకటరెడ్డి వెంకన్న ఉపేందర్ సోమయ్య మహేష్ నరేష్ కృష్ణ లింగమల్లు మధు రమేష్ లింగయ్య సాయి అంజయ్య రమేష్ మోహన్ రెడ్డి పరశురాములు వీరయ్య చంద్రశేఖర్ శివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

.నాగారం ఏప్రిల్ 17(ప్రభాతవార్తా



నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలి అని వర్ధమానుకోట వ్యవసాయ విస్తరణాధికారి సంధ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామాలలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమశాతం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి గిరి పేరబోయిననాగరాజు గండమల్లలక్ష్మయ్య కదారి సత్తయ్య కంచుగట్ల లింగయ్య ప్రశాంత్ అవిలయ్య రామ్మూర్తి సతీష్ నాగమణి జానకి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేసిన సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ ఆలీ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సూర్యాపేట పట్టణ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించి ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీట్ లో కాంగ్రెస్ అధినాయకత్వం సోనియా రాహుల్ గాంధీ పేర్లను తొలగించి ఏం చేయాలని నిరసన తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుంది

మద్దిరాల /ఏప్రిల్ 17: ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామస్తులను ప్రభుత్వ బడులలోనే తమ పిల్లలను చేర్పించాలి అని కోరుతూ బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాట్ల రవికుమార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు అందరిని ప్రభుత్వ బడులలోనే చేర్పించాలి సర్కార్ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుంది డిజిటల్ విద్య కొరకు ఐ ఎఫ్ పి బోర్డులు ప్రభుత్వం ప్రతి పాఠశాలకు అందజేసింది ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ లు, మధ్యాహ్న భోజనం, గ్రుడ్లు, రాగి జావా అందిస్తుంది అన్నారు. ప్రైవేట్ మోజులో పడి అప్పుల పాలు కావద్దు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విష్ణుకుమార్, నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, వి కృష్ణయ్య, రేపాక లింగయ్య, బుస్సా వెంకటేశ్వర్లు, బి తిరుమలేష్, కొరివి మధు, ఎం డి అలీముద్దీన్, పి సురేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరిలో రోడ్లు అద్దెకి ఇవ్వబడును

తిరుమలగిరి ఏప్రిల్ 17 ప్రభావత వార్త.




తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎక్స్ రోడ్ తెలంగాణ చౌరస్తాలో రోడ్డుకు నాలుగు వైపులా రోడ్డులు కిరాయికి ఇవ్వవచ్చునని నడిరోడ్డుపై టిఫిన్ సెంటర్లు కొబ్బరి బోండాలు పండ్ల బండ్లు పెట్టుకున్న మున్సిపాలిటీ నుండి పోలీసు వారి నుండి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు ఏళ్ల తరబడి షట్టర్ ముందు రోడ్డుపై టిఫిన్ సెంటర్ మరియు కొబ్బరి బోండాలు పెట్టుకోవడానికి ఇక్కడ కిరాయికి ఇస్తున్నారు ఇవన్నీ చూస్తున్న మున్సిపాలిటీ వాళ్ళు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి సూర్యాపేట జిల్లా మహబూబాబాద్ జిల్లా జనగామ జిల్లా యాదాద్రి జిల్లాలకు అనుకూలంగా ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది దాదాపు 150 బస్సుల వరకు రోజువారీగా నడుస్తూ ఉంటాయి. అవి కాక ఆటోలు క్రూజర్లు లారీలు ట్రాక్టర్లు నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఇక్కడ నాలుగు వైపులా రోడ్లో రోడ్లపైనే తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం చేస్తున్న మున్సిపాలిటీ వాళ్లు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఎన్నిసార్లు సంబంధిత బాధితులు మొరపెట్టుకున్న సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు దీనికి తోడు సాయంత్రం టైంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిన స్థానిక పోలీసులు నామమాత్రంగా కానిస్టేబుల్ తో తనిఖీలు నిర్వహిస్తూ ఉన్నారు ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ పెట్టి ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ ఉంటే టాపిక్ జామ్ గాకుండా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న బండ్లను తొలగించి ట్రాఫిక్ కానిస్టేబుల్లో నియమించాలని ఇక్కడ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## సూర్యాపేట వార్త

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య.

.నూతనకల్.. ఏప్రిల్ 17 ప్రభాతవార్త.



.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రు శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఐదు సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థుల జాబితాను సేకరించి విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించినట్లు, ప్రభుత్వం విద్యార్థులకు అందించే వివిధ సౌకర్యాలను గురించి వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సోమాని, వీరమల్ల సైదులు, గోసుల వెంకన్న, తోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

.నూతనకల్.. ఏప్రిల్ 17 ప్రభాతవార్త.

.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రు శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఐదు సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థుల జాబితాను సేకరించి విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించినట్లు, ప్రభుత్వం విద్యార్థులకు అందించే వివిధ సౌకర్యాలను గురించి వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సోమాని, వీరమల్ల సైదులు, గోసుల వెంకన్న, తోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

.నూతనకల్.. ఏప్రిల్ 17 ప్రభాత వార్త.

.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన 67వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నాణ్యమైన విద్యను పొంది మంచి మార్కులు సాధిస్తూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదువుతున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో , మండల విద్యాధికారి రాములు నాయక్, అమ్ము ఆదర్శ పాఠశాల చైర్మన్ అభేదా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా సిసి రోడ్ల నిర్మాణాలు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

మోత్కూర్ మార్చి 17 ప్రభాతవార్త

మోత్కూరు మండలం పాలడు గ్రామంలో ఉపాధి హామీ నిధుల కింద వేసిన సీసీ రోడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా పూర్తి చేయడంతో గ్రామ ప్రజలకు వాహనాలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతున్నాయని మోత్కూర్ మండల బిజెపి అధ్యక్షుడు గూడె మధుసూదన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్ ఆరోపించారు. గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ సీసీ రోడ్డు పూర్తి చేసిన కాంట్రాక్టర్ రోడ్డు చివరలో మట్టి పోయకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం వడుతుందని ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గ్రామస్తులు ఎవరి ఇంటి వద్ద వారు మట్టిపోసుకుని ఇంట్లోకి ప్రవేశిస్తున్నారని ఇది ఎక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో కాంట్రాక్టర్ ఇస్తారా రోడ్లు వేయడంతో ప్రజలు వానధాలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతోనే గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని మసీదుగూడెం, నక్కలగూడెం, పెద్దకొండూరు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రతి రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుంటూ



ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మార్కెట్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎంఏఓ ముత్యాల నాగరాజు, కృష్ణ, రూపమ్మ, కాటెపల్లి నవీన్, మార్కెట్ డైరెక్టర్లు ఢిల్లీ చంద్రకళ, సప్పిడి సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్, చిమ్ముల వెంకట్‌రెడ్డి, కాటెపల్లి నవీన్, యాదిరెడ్డి, సుర్వి వెంకటేశం, బోయ వెంకట్, ఎండి.గౌస్, కరంటోతు శంకర్ నాయక్, రాజిరెడ్డి, గజ్జెల కృష్ణమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, బొంగు జంగయ్యగౌడ్, జయేందర్‌రెడ్డి, సాయ బుచ్చిరెడ్డి, అశోక్‌రెడ్డి, పర్వతాలు, ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, సుర్కంటి రాంరెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, బాబా షరీఫ్, వెల్గ రాజశేఖర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బద్దం కొండల్‌రెడ్డి సిఈఓ రమేష్ తదితరులున్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది

*మోత్కూర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారంమోత్కూర్ మండలం పాలడుగు దత్తప్ప గూడెం,గ్రామంలో జై బాబు జై భీమ్ జై సచ్చితానంద కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మందల సామెల్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని,ప్రజాస్వామ్య వ్యవస్థల్ని, భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ సమాన హక్కులను స్వేచ్ఛను అవమానపరుస్తూ పరిపాలిస్తుందని ఆయన విమర్శించారు ప్రతి వ్యవస్థను కాపాడుకుంటూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతం అస్త్రంగా చేసుకొని పని చేస్తుందని తెలిపారు. పాలడుగు దత్తప్పగూడెం గ్రామంలో భారీ ర్యాలీని ఎమ్మెల్యే మందల సామిల్ ప్రారంభించారు. పాలడుగు గ్రామంలోప్రజల దాహార్తి నీటి శుద్ధి యంత్రం కోసం బోరు తవ్వకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.కార్యక్రమం లో జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ మ్నర్సింహా రెడ్డి, శితిదిళీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,



మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, ఆకవరం లక్ష్మణ చారి, మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్య, సుదగాని పాండు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సీనియర్ నాయకులు బద్దం యాదిరెడ్డి, ముక్కముల గంగుమల్లు,బద్దం సత్తిరెడ్డి, వల్లపు సైదులు, ముప్పిడి నరసింహ, కొంపెల్లి గోరయ్య, ముక్కర్ల మహేష్, మర్రిపెల్లి

# ఆత్మకూరు(ఎం)లో రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడానికి నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారాని అన్నారు. త్యాగాల గాంధీ కుటుంబంనికి చెందిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచాలని పార్లమెంట్ లో పోరాటం చేస్తుంటే అక్రమంగా ఈడిదాడులు, కేసులు పెట్టడం త్యాగాల కుటుంబన్నీ రోడ్డు పాలు చేయడం బాధాకరమన్నారు. మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజాస్వామ్యాన్ని కూలి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో పల్లెలలో జై బాపు జై



భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పోతగాని మల్లేశం గౌడ్, ముదసాని సిద్దులు గౌడ్, దిగోజి నరసింహ చారి, గుండెగాని ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

:భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సంఘటన సంరచనా సమావేశం గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ గత జిల్లా ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కార్యదర్శి మొగ జయ సంస్థాగత విషయాలపై చర్చించారు. సంస్థగతంగా 4 మున్సిపాలిటీలో, మండల అధ్యక్షత, కమిటీ లకు గాను జిల్లా పరిధిలోని మండలాల్లో 11 మంది అధ్యక్షులను గతంలో ప్రకటించగా మిగిలిన 5 మండల అధ్యక్షులు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. సంస్థగతంగా ప్రతి మండల కమిటీ 12 మంది జిల్లా పదాధికారులతో మొత్తం 45 మంది సభ్యులతో కమిటీ ఉండే విధంగా నియామక ప్రక్రియ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నిక సహా అధికారులు శ్రీనివాస్ రెడ్డి, చిక్క కృష్ణ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్,పాశం భాస్కర్ పోతంశెట్టి,రవీందర్,పడాల శ్రీనివాస్, సి ఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి చందా మహేందర్ గుప్తా,కే అచ్చయ్య,పట్నం శ్రీనివాస్, జన్నంపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి,యాదిరెడ్డి,రచ్చ శ్రీనివాస్, కిషన్ నాయక్, డి ఎల్ ఎన్ గౌడ్, పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.




# టిడిపిని మరింత బలోపేతం చేయాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



రానున్న రోజుల్లో టిడిపిని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన గురువారం టిడిపి కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, వర్కాల వెంకటేశం, సుంకరి జంగయ్య, చిలువేరు రాజు, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, నూనె వెంకటేశం, ఆకుల శంకరయ్య, బోనగిరి కుమార్, చింతల శ్రీను, గోశిక పాండు, గోకినేని కృష్ణతేజ, గుర్రం నర్సింహా తదితరులున్నారు.

# న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



సూర్యాపేట కోర్టు న్యాయవాధి ఎం.కిషోర్ మీద ప్రైవేటు వ్యక్తుల దాడిని ఖండిస్తూ గురువారం చౌటుప్పల్ కోర్టు ముందు బార్ అసోసియేషన్ ప్రతినిధులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి మాట్లాడుతూ రోజు రోజుకుఇ న్యాయవాధులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. న్యాయవాదులకు రక్షణ కల్పించి దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జెల్లా రమేష్, లైబ్రరీ సెక్రటరీ జక్కర్తి శేఖర్, జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఎండి.ఖయ్యూంపాషా, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోమన్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేష్, శ్రీశైలం, కానుగు వెంకటయ్య, గర్దాసు రాఘవేంద్ర, భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాత్ తదితరులున్నారు.

# పుట్టపాకలో అపహాస్యంగా మారిన బడిబాట

## పాత బ్యానర్లతో బడిబాట

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

బడీడు పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా పుట్టపాక గ్రామంలో 2022 సం.రంలో ముద్రించిన బడిబాట బ్యానర్లతో గురువారం నిర్వహించిన ర్యాలీని ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో చిన్నారుతో పాత బ్యానర్లను పెట్టి వేడుకలను నిర్వహించడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాడి నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ విద్య రోజు రోజుకు దిగజారిపోయేలా వ్యవహారించడం సరికాదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*




:వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వాత్సల్య క్యాంపస్ లో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంతరాములు చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాల విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉంటారని, అన్ని రంగాలలో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని అన్నారు. డిప్లమా ఇన్ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన తర్వాత డైరెక్ట్ సెకండ్ ఇయర్ లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా ఇంజనీరింగ్ సెకండియర్ లో చేరి బీటెక్ కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరము వాత్సల్య కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి క్యాంపస్ సెలక్షన్లలో తమ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఆన్ క్యాంపస్, ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లలో విజేతలుగా ముందుంటున్నారని తెలిపారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాలేజీ విద్య పూర్తి అయిన వెంటనే ఉద్యోగాల కల్పనకు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సినిమా రచయిత, దర్శకులు దోమకొండ రాంబాబు, వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి వి రెడ్డి, ఎకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రామాంజనేయులు, నరేందర్ రెడ్డి, వెంకటేష్, శృతి, నర్మదా, నాగ మల్లేష్, కరుణాకర్, భవాని, మనీషా, పరమేశ్వరి, రేఖ, ప్రగతి నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ, శంకర్, స్నాపిక, కావ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని ధర్నా మున్సిపల్ కమిషనర్ కు వినతి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

భువనగిరి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటి జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు పట్టణాన్ని శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లించడంలో మున్సిపల్ కమిషనర్ ట్రెజరీ ధర ద్వారా వేతనాలు వేయడంతో కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని దీంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో ఉన్న కమిషనర్ ట్రెజరీ ద్వారా కాకుండా కార్మికులను ఒక యూనిటీగా చేసి వారికి నేరుగా చెల్లించేవారని, నూతనంగా వచ్చిన కమిషనర్ ట్రెజరీ ద్వారా వేయడం వల్ల కార్మికులకు వేతనాలు సకాలంలో అందడం లేదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిముట్లు, సబ్బులు, నూనెలు, డ్రెస్సులు, ఇవ్వడంలో కాలయాపన చేయకుండా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామచందర్, రవి, నర్సింహ రాజయ్య, శాంతమ్మ, వరమ్మ లక్షీ ్మ, నిర్మాణ లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

*బీబీనగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



:పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. లలిత కోరారు. మండలంలోని గొల్లగూడెం మొగ్ధంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న పదార్థాల గురించి వివరించారు. పోషక విలువలు ఉన్న పదార్థాల గురించి వివరించి, వాటిని ఎలా వండుకోవాలో వండి చూపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత, రేణుక, గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు.

*.. బొమ్మలరామారం ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



: కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా రెవిన్యూ చట్టంలో భాగంగా భూ భారతిని చట్టాన్ని తీసుకొచ్చినందున ఈనెల 21 సోమవారం రోజున మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సును 9 గంటలకు ప్రారంభిస్తున్నామని స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రావు తెలిపారు. ఇట్టి అవగాహన సదస్సుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తోపాటు ఉన్నత అధికారులు అవగాహన వస్తారని మండలంలోని రైతులు భూభారతిపై అనుమానాలు చట్టంపై నియమ నిబంధనలు తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ శోభ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు....

# పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :*

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు. పోషణ్ అభియాన్ (పోషణ పక్షోత్సవాలు) కార్యక్రమంలో భాగంగా గురువారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కౌమార, బాలికలు, సంరక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పోషకాహారం పదార్థాల ప్రదర్శన, మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, తల్లిపాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల ఎదుగుదలకు తీసుకోవాల్సిన వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ బంగారు భవిష్యత్తుకు మొదటి 1000 రోజులు పునాది లాంటిదని అన్నారు. ఈవెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకుని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఆరోగ్యకరమన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారంతో పాటు బాలామృతం తినిపించాలని చెప్పారు. వయసుకు తగ్గ ఆహారం పెడుతూ శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా తల్లులు చూసుకోవాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆకుకూరలు, పాలు, గుడ్లు, మొలకలు, మునగాకు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, బెల్లం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ లక్షీ ్మ, బి. లింగమ్మ, కె. హేమలత, నవనీత, కవిత, పల్లె వైద్యురాలు లక్షీ ్మ, ఏఎన్ఎం సరస్వతి, పంచాయతీ కార్యదర్శి శారద, హెచ్ఎం రఘు, ఆశా కార్యకర్తలు చంద్రకళ, మున్నీసా, సంతోష, ఆయా ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దేశంలోనే మొదటి రెవిన్యూ సంస్కరణ

*తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



దేశంలో భూభారతి గొప్ప రెవిన్యూ వ్యవస్థ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి పై అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో చర్చించి నియోజకవర్గం లోని 9 మండలాల్లో 9 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు గా సెలక్ట్ చేశామని అన్నారు. రేపటి నుండి గ్రామాలలో ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు తుంగతుర్తి ఎస్సి నియోజకవర్గం కానుక అదనంగా 1000 ఇండ్లు ఇవ్వాలని మంత్రి పొంగులేటిని అడగగా ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానం ఎమ్మెల్యే నిర్ణయం ఉంటున్నదని అన్నారు. భూభారతి రెవిన్యూ వ్యవస్థ దేశంలోనే మొట్టమొదటి రెవిన్యూ సంస్కరణ అని కొనియాడారు. ధరణితో రాష్టంలో దరిద్రం పోయిందని అన్నారు. గతంలో పాలకులు ధరణి వ్యవస్థ తో భూదందాలు చేసి నిరుపేదల భూములు దౌర్జన్యం గా ఆక్రమించుకున్నారని అన్నారు. భూభారతిలో ఉన్న సెక్షన్ లు చదివి వినిపించారు. భూ ఉన్న సమస్యలు ఏమి ఉన్న తహసీల్దార్, ఆర్డివో, కలెక్టర్ ల ద్వారా పరిష్కరించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఆర్డిఓ వేణు మాధవరావు తొమ్మిది మండలాల ఇన్చార్జి డిపిఓ యాదగిరి 9 మండలాల తాసిల్దార్లు 9 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బీపీ అవార్డుకు ఎంపికైన దయా యాదవ్

*తిరుమలగిరి ఏప్రిల్ 16. ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల బిపి అవార్డు బీసీ రిజర్వేషన్ పితామహుడు బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వర్ మండల్ పేరున ఇచ్చే బీపీ మండల్ అవార్డును హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తాటిపాముల గ్రామానికి చెందిన దయా యాదవ్ అవార్డు అందుకోవడం జరిగింది. బీసీల హక్కుల కోసం తాను చేసిన ఉద్యమాన్ని గుర్తించి బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీవై పార్టీ జాతియ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వట్టే జానయ్య యాదవ్, సీని నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్, బిపి మండల్ మనుమడు ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరజ్ మండల్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. భవిష్యత్తులో కుడా బీసీల హక్కుల సాధనకై నిరంతరం కృషి చేస్తానని వారి హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు నాపై ఎంతో నమ్మకంతో నన్ను ఈ బీపీ మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు డిపి బలోపేతానికి తన వంతు కృషిగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన నోముల కృష్ణారెడ్డి హార్ట్ ఎటాక్ తో ఇటీవల మరణించడంతో గురువారం చందుపట్ల పిఎసిఎస్ సంఘ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘం డెవిడెంట్ ఫండ్ నుండి చైర్మన్ మందడి లక్షీ ్మనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పిక్ మెంబెర్స్ బల్గూరి మధు సూధన్ రెడ్డి సుబ్బురు మహేందర్, చింతల వెంకట్ రెడ్డి, సీఈఓ నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతలను శ్రద్ధగా పాటించాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 17 ప్రభాతవార్త




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో గురువారం జరిగిన అగ్నిమాపక వారోత్సవాలసభలో హుజూర్‌నగర్ నియోజకవర్గ అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాంరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు అందరు శ్రద్ధతో అగ్నిమాపకశాఖ సూచనలను, భద్రతలనుపాటించి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని, ముఖ్యంగా ఎండాకాలంలో అనేక జాగ్రత్తలు పాటించాలని కోరారు. మాక్ డ్రిల్ నిర్వహించి ప్రమాదాల గురించి వివరించారు. పరిశ్రమలో ఎత్తైన ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరిగితే బాధితులను కిందకు దించే విధానాన్ని, రక్షించే విధానమును, ప్రాణాలు కాపాడేందుకు చికిత్స చేసే వి ధానమును మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. మై హోంలో అగ్ని ప్రమాదాల నివారణకు రూ.కోటి ఖర్చుతో అధునాతమైన ఫైర్ టెండర్‌ను కొనుగోలుచేసి పరిశ్రమ లో ఏర్పాటు చేసినందుకు యజమాన్యంను అభినందించారు. ఈ కార్య క్రమాల్లో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు,మైహోం అగ్నిమాపక అధికారి లక్ష్మయ్య తోపాటు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో సత్వరమే పరిష్కారం

ఆత్మకూ ర్(ఎం), ఏప్రిల్ 17 ప్రభాతవార్త :





భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు ఉన్న ప్రతి ఒక్కరికి సత్వరమే పరిష్కార మార్గం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లు ఈ సందర్భంగా డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... భూమి ఉన్న ప్రతి ఒక్కరికి వారి భూమి వారికి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని, ఈ చట్టం గ్రామ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని, గతంలో భూమి సమస్యలు గ్రామాలలో చాలా ఉండేవని, ఆ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కారం కాకపోతే కోర్టుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం అయ్యేది కాదని, ఇప్పుడు నిజమైన రైతుకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి ఈ భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందన్నారు. మీ మీ గ్రామాలలో కూడా రైతులకు అవగాహన కల్పించి భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకోవచ్చు అన్నారు. రైతులకు ప్రభుత్వం పెద్ద పీతం వేసిందన్నారు. రైతుల భూ సమస్యలు మార్పులు, చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామంలో భూ సమస్య లేని గ్రామాలుగా ఉండాలనే దృఢ సంకల్పనతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. భూమి అంటే సర్వహక్కు లు భూమి యజమాన్యుడికే ఉండే విధంగా ఉండాలనే ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఈ చట్టాన్ని తీసుకొచ్చినందుకు అభినందనలను తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూదార్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ సమస్య పై ఒక వ్యక్తి చేసుకున్న దరఖాస్తు దానిలో కబ్జా మాత్రం సగం సగం పంచుకున్నారని, పట్టా మాత్రం ఇతరుల పేరు మీద నమోదు అయిందని ,దాన్ని పరిష్కారం కు గతంలో చట్టం లేనందున కోర్టుకు పంపడం అక్కడ కూడా కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవడం వంటి రకరకాల సమస్యలు ఉండేవని, ఇప్పుడు ధైర్యంగా భూభారతి చట్టం ద్వారా ఇబ్బందులు పోతాయని , భూభారతి అప్పిలేట్ అధికారిగా ఆర్డిఓ ఉంటారని ,ఏమైనా భూ సమస్యల పై అన్యాయం జరిగితే ఆర్డిఓ సవరించి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చేస్తారన్నారు. భూభారతి రైతులకే ఒక ధైర్యం కాదని ,అధికారులకు కూడా భూ సమస్య పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఒక ధైర్యం అని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భూ సమస్యల వల్ల కార్యాలయాలు,అధికారుల చుట్టూ తిరగకుండా ఏమైనా భూ సమస్య ఉంటే సులభతరంగా పరిష్కరించుకోవచ్చని , స్థానిక తహసిల్దార్ పరిధిలో కాకపోతే ఆర్డీవో పరిధిలో పరిష్కారం జరుపుతారని, ఆర్డీవో పరిధిలో కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తారని, కలెక్టర్ స్థాయి లో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ భూభారత్ చట్టం ద్వారా పేదలకు న్యాయం చేసే చట్టం తెచ్చినందుకు ప్రభుత్వంకు అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నిజమైన నిరుపేదలకు అన్ని రకాల భూ సమస్యలు శాశాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగ పడుతుందన్నారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు పోవడానికి ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధార్ కార్డులు దశల వారిగా అందిస్తుందన్నారు. ప్రజలకు, రైతులకు నాలుగు భూములు ఉంటే నాలుగు భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి పేదవారికి ఈ చట్టం ద్వారా భూ సమస్య పోవడానికి ఈ చట్టం శాశ్వత చిరునామా అని అన్నారు. గ్రామాలలో రైతులు భూమి సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఆలోచన చేసి భూభారతి చట్టం ద్వారా ప్రజలకు మేలు చేసే విధంగా నియమాలు రూపొందించిందని అన్నారు.ఈ అవగాహన సదస్సులో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ బాలికల వసతి గృహం పై విచారణ

## వేణుమాధవ్ ఆర్డీవో



తుంగతుర్తి,ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఎస్సీ బాలికల వసతి గృహం పై ఏసీబీ అధికారులు ఇటీవల తనిఖీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకోవడం కోసం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో వేణుమాధవ్ శుక్రవారం బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ పరిసరాలతో పాటు వంట గది. స్టోర్ రూమ్ తో పాటు రిజిస్టర్ లను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్లో నమోదైన విద్యార్థుల సంఖ్యకు హాస్టల్ కు వస్తున్న విద్యార్థుల సంఖ్య కు పొంతన లేదు. విద్యార్థులు రాత్రి వేళలో ఎందుకు ఉండటం లేదని సంబంధిత వార్డెన్ ను వివరణ కోరగా హాస్టల్ ఎదురుగా స్మశాన వాటిక ఉందని దానితో పిల్లలు ఉండడం లేదని తెలపడంతో ఆయన క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు..రికార్డులో రాసిన విద్యార్థుల కన్నా ఎక్కువ మంది ఉన్నట్లు తేలిందని తెలిపారు. వసతి గృహంలోని గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. జరిగిన సంఘటన పై రికార్డులను పంచనామా చేసి జిల్లా కలెక్టర్ కు తన నివేదికను పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. ఎస్సీ కార్పొరేషన్ డి ఈ లత , ఆర్ ఐ లు అంజయ్య శ్రీనివాస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంఅవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో మిర్యాలగూడ, అలగడ,తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ పొందాలని కోరారు.ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి క్వింటారూ.500లు బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాచూడాలన్నారు. అనంతరం మార్కెట్‌లో నూతన గోదాముల ఏర్పాటుపై చర్చించారు. శని, మంగళవారాల్లో సంతకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేశం,, సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్,వ్యవసాయ మార్కెట్‌కమిటి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు చిలుక నర్సింహ్మారెడ్డి, సిఇఒ లచ్చయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.